నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 21, ఏప్రిల్ 2023 16 పేజీలు



## ముస్లిం సోదరులకు దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమం

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి



2లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 36
సహర్
ఉ॥ 04 : 29





వెయిటేజి శాశ్వత రద్దుకు జీవో 18 జారీ


కమిటీ అభిప్రాయం మేరకే నిర్ణయం

2లో...

# వెయిటేజి రద్దును సమర్థిస్తున్న విద్యార్థులు

నడిగూడెం, ప్రభాతవార్త

కమిటీలు వేసి అధ్యయనాలు జరిపిన అనంతరం ప్రభుత్వం ఎట్టకేలకు ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజిని రద్దు చేస్తూ ఈ నెల 19న ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్కువ శాతం మంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని సా ్వగతిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే పేద విద్యార్థులు వెయిటేజి కారణంగా కొంత మేరకు నష్టపోతున్నారు. కార్పొరేట్ కళాశాలల్లో చదివే ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు



జిల్లాలో ఒంటిపూట నీళ్లు

వేసవి ప్రారంభానికి ముందే తాగునీటి ఇబ్బందులు

పట్టించుకోని పాలకులు

పర్యవేక్షణలో అధికారుల నిర్లక్ష్యం

# గొంతు తడపని.. మిషన్ భగీరథ

2లో..

శాలిగౌరారం ప్రభాతవార్త : ఇంటింటికి శద్ధ జలాలను అందించాలన్న సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చింది. అన్ని ఆవాసాలకు శుద్ధమైన తాగునీరు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే కొందరు అధికారుల తీరుతో పథకం అబాసు పాలవుతుంది. ఏప్రిల్ నెలలో ఎండలు అధికమ వడంతో నీటి అవసరాలు కూడా అధికంగా ఉంటున్నాయి. గత కొద్ది రోజుల నుండి అరకొరగా నీళ్లు రావడంతో ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.



2లో..

# భానుడి.. భగభగలు



నిప్పుల కుంపటిలా నల్లగొండ జిల్లా

తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త : భానుడు తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. భగభగమండుతూ జనాలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాడు. వేడిగాలులు, ఉక్కపోతలతో జనాలు విలవిలలాడుతున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. పగటి పూట రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం 9 గంటలు దాటితే ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎండల భయానికి ఉదయం, సాయంత్రం వేళల్లోనే ప్రజలు తమ పనులను ముగించుకుంటున్నారు. నల్లగొండ జిల్లా పరిధిలో సగటు ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలుగా నమోదవుతున్నట్లు అధికారుల రికార్డులు చెబుతున్నాయి. ఈ సంవత్సరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు మండుతున్నాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాలకు ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ తగలకుండా రైతులు, కార్మికులు, దినసరి కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం మండలంలోని కొత్తపల్లి, జి. చెన్నారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో వేసవి దృష్ట్యా తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, నీడ వసతి కల్పించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు



2లో...

## వలస కార్మికులపై ఇటుక ఫ్యాక్టరీ యజమాని జులుం

కూలీలను విచక్షణ రహితంగా కొట్టిన వైనం

గాయపడిన వారిలో ఒక మహిళ గర్భవతి

16లో..



# ఘోర రోడ్డు ప్రమాదం

నకిరేకల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: నకిరేకల్ శివారులో ఘటన నల్లగొండ జిల్లా నకిరేకల్ మండల నెల్లిబండ శివారులో గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. నెల్లిబండ గ్రామం వద్ద నేషనల్ హైవేపై కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టింది దీంతో కారులో ప్రయాణిస్తున్న తండ్రి కొడుకులు స్పాట్‌లోనే చనిపోయారు.

కల్వర్టును ఢీకొట్టిన కారు

తండ్రి కొడుకులు స్పాట్ డెడ్



2లో...

## గొంతు తడపని మిషన్ భగీరథ

**(మొదటి పేజీ తరువాయి..)**

గ్రామ ప్రజాప్రతినిధులకు తెలియజేసిన ఏదో ఒకటి చెప్పి తప్పించుకుంటున్నారని ఉదయం పూట మాత్రమే కొన్ని నీళ్లు వస్తున్నాయని అది కూడా ఒక గంటకు నాలుగు లేక ఐదు బిందెలు మాత్రం వస్తున్నాయని అంటున్నారు. వచ్చే నీళ్లు కూడా సన్నగా వస్తున్నాయని సాయంత్రం వేళ గత కొద్ది రోజుల నుంచి నీళ్లు రావడం లేదని ఎన్ని రోజులకు ఒకసారి బ్లీచింగ్ పౌడర్ కలుపుతారో కూడా మాకు తెలియడం లేదని అధికారులు విఫలమయ్యారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం కొన్ని గ్రామాలలో సక్సెస్‌గా కొనసాగుతున్నప్పటికి ముఖ్యంగా మండల కేంద్రాలలో అమలు కాకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. మిషన్ భగీరథ ట్యాంకులు సరిగా లేకపోవడం పైపులైన్లు ద్వారా నీరు సరిగా రాకపోవడం కొన్నిచోట్ల పైపులైన్లు పూర్తి కాకపోవడం కొన్ని గ్రామాలలో నీళ్లు వస్తున్నాయి వాటికి పైపులైన్లు లీకేజీ బెడద, కొన్ని నెలలుగా ట్యాంకులు క్లీన్ చేయకపోవడం గ్రామ శివారులో ఇండ్లకు నీళ్లు అందకపోవడం వంటి సమస్యలతో ప్రదర్శనమిస్తుంది. మిషన్ భగీరథ నల్ల ద్వారా పరిమిత పద్ధతిలో నీళ్లు ఇవ్వడం కుదరదు. దీంతో క్షేత్రస్థాయిలో నీటి ఎద్దడి ఏర్పడుతుంది. మండలాల్లో మిషన్ భగీరథకు సంబంధించిన వాటర్ లైన్‌మెన్లు, సూపర్‌వైజర్లు, ఏఈ రోజు వారిగా నీటి సరఫరా చార్జ్ నిర్వహణ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేస్తూ ప్రతిరోజు సర్పంచ్ సంతకం చేయించుకోవాలని కాని ఎక్కడ కూడా జరగడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శాలిగౌరారం మండలంలో 150 కిలో మీటర్లతో 48 ఆవాస ప్రాంతాలు ఉండగా వాటిలో 43 వేల కనెక్షన్ల ద్వారా నీటిని అందిస్తున్నామని ఇందులో 27 వేల మిషన్ భగీరథ కనెక్షన్లు 16 వేల గ్రామపంచాయతీ కనెక్షన్ల ద్వారా నీళ్లు సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికి మండలంలో ఇంకా 11 గ్రామపంచాయతీలలో కొత్త ట్యాంకులు నిర్మించాల్సి ఉందని చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అన్ని ఇండ్లకు మంచినీళ్లు అందేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## భానుడి భగభగలు

**(మొదటి పేజీ తరువాయి..)**

**జాగ్రత్తలు ఇవే:**

నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. మధ్యాహ్నం సమయంలో వాటర్ మిలాన్, కర్బూజ తింటే మంచిది. శీతల పానియాలు, అధికంగా షుగర్‌తో కూడిన జ్యూస్‌లు తక్కువగా తీసుకోవాలి. నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తాగాలి. ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 5 గంటల తరువాత బయటకు వెళ్లాలి. అత్యవసరమైతే తలకు టోపి ధరించడంతో పాటు గొడుగు తీసుకెళ్లాలి. ఎండాకాలంలో ఆయిల్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. ఇంటి వంటల్లో సైతం నూనె వాడకం తగ్గించాలి. ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడంతో పాఆటు మసాలా కూరలు పూర్తిగా తగ్గించాలి. ఉదయం అల్పాహారంగా నూనెతో చేసిన వ ంటలు కాకుండా ఆవిరి కుడుములు, ఇడ్లీ వంటి వాటిని తీసుకోవాలి. కాఫీ, టీలకు దూరంగా ఉండడంతో పాటు వాటి స్థానంలో రాగి జావ తాగాలి. దీంతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. దాహం వేసినప్పుడు కూల్‌డ్రింక్‌లకు బదులు కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. మజ్జిగ అన్నంలో మామిడి పండ్లను కలిసి తినడం వలన విటమిన్ ఎ, డి శరీరానికి అధిక మొత్తంలో అందుతాయి. పల్చని మజ్జిగలో నిమ్మరసం, కప్పు కలిపి పిల్లలు, పెద్దలు తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది. సాధారణంగా వేసవి సెలవులు రావడంతో పిల్లలు బయటకు వెళ్లి ఆడుకుంటారు. అలా కాకుండా ఇండోర్ గేమ్స్ ఆడేలా పిల్లలను ప్రోత్సహించాలి. వేర్ల తెరలను నీళ్లతో తడిపి కిటికీలకు, గుమ్మాలకు కట్టు కుంటు వేడిని ఇంట్లోకి రానీయకు ండా చల్లగా ఉంచుతుంది. ఏసీలు, కూలర్లు వాడే కంటే ఇలాంటి తెరలను వాడడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చు.

**వడదెబ్బ లక్షణాలు:**

వడదెబ్బ సోకిన వ్యక్తికి కాళ్ల నొప్పులుల, కండ్లు తిరగడం, శరీర కండరాలు పట్టుకోవడం, తీవ్రమైన జ్వరం లక్షణాలు ఉంటాయి. అధికంగా చెమట పట్టడం, తల తిరిగి పోవడం వంటివి జరిగితే వెంటనే సమీపంలోని దవాఖానకు తరలించి వైద్యం చేయించాలి. శరీరంగా ఎక్కువగా ఉష్ణోగ్రత పెరిగితే ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంది. వేడి వాతావరణం తట్టుకోలేని శరీరంగా త్వరగా అలిసిపోతుంది. దీంతో శరీరంలోని అవయవాలు దెబ్బతినే అవకాశం ఉంది. కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలి. రోడ్లపై విక్రయించే రకరకాల కూల్‌డ్రింక్‌లు తాగరాదు. వేసవిలో మాంసాహారం తగ్గించి కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.

**చిన్నారులు జాగ్రత్త:**

వేసవిలో చిన్నారులు బయట ఆటలు ఆడకుండా నీడపట్టున ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచాలి. నీడ ప్రాంతంలో లేదా బాల్కనీల్లో ఆటలకు అనుమతిస్తే మంచిది. ఫ్రిజ్‌లో ఎక్కువ రోజులు నిల ్వ చేసిన కూల్‌డ్రింక్‌లు, చల్లటి ఐస్‌క్రీమ్‌లు ఇస్తే చిన్నారుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది.

## వెయిటేజి రద్దును సమర్థిస్తున్న విద్యార్థులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు వెయిటేజి కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారు. ఎంసెట్ ప్రవేశ పరీక్షలో ఆశించిన స్థాయిలో మారు ్కలు రాకపోవడం, ఇంటర్మీడియెట్‌లో కూడా మార్కులు తక్కువగా రావడం కారణ ంగా పేద విద్యార్థులు నష్టపోతున్నారని ప్రభుత్వం నియమించిన కమిటీలు అధ్యయనం చేసి అభిప్రాయాలను, సూచనలను ప్రభుత్వానికి విన్నవించింది. దీంతో ప్రభుత్వం కూడా ఎంసెట్‌లో వెయిటేజిని రద్దు చేస్తూ జీవోను జారీ చేయడం పట్ల పలువురు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం సమంజసమంటున్నారు. కార్పోరేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వెయిటేజి రద్దు చేసినప్పటికీ ఇంటర్‌లో ఎక్కువ మార్కులు సాధించే అవకాశం ఉన్నందున జీవో రద్దు చేసినా ప్రయోజనం కలుగుతుంది. దీంతో కార్పోరేట్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు వెయిటేజి రద్దు అంతగా నష్టపరిచే అవకాశం లేదంటున్నారు. పట ్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఇంటర్మీడియెట్ చదువుకునే విద్యార్థులు ఉన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు అధిక శాతం ఉండడంతో అన్ని కోణాలలో పరిశీలించిన ప్రభుత్వం ఇంటర్ వెయిటేజిని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ జీవో 18ను జారీ చేసింది. ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజిని శాశ్వతంగా రద్దు చేస్తున్నట్లు సదరు జీవోలో పేర్కొన్నారు. ఎంసెట్‌లో సాధించిన మారు ్కలను 75 శాతం, ఇంటర్ మార్కులు 25 శాతం వెయిటేజిని అమలు చేస్తూ 2011లో అప్పటి ప్రభుత్వం జీవో 73 జారీ చేసింది. రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్, మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఇంటర్ వెయిటేజి అమలు చేయాలని సదరు జీవోలో అప్పటి ప్రభుత్వం పేర్కొంది. నాటి నుండి ఉన్నత విద్యా మండలి అమలు చేస్తూ వచ్చింది. ఆ తరువాత వెయిటేజి విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక ్తమయ్యాయి. ఎంసెట్ మార్కులను 75 శాతం, ఇంటర్ మార్కులు 25 శాతం వెయిటేజి విషయంలో విద్యార్థులకు నష్టం జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఒక కమిటీని నియమించి ంది. కమిటీ సభ్యులు ఉన్నత విద్యా మండలి, ఇంటర్ బోర్డు అధికారుల అభిప్రాయాలను సేకరించి వెయిటేజిని రద్దు చేస్తేనే బాగుంటుందని స్పష్టత ఇచ్చారు. దీంతో ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచన చేసి వెయిటేజి శాశ్వత రద్దుకు జీవో జారీ చేసింది. 2020, 2021, 2022 సంవత్సరాల్లో కరోనా కారణంగా వెయిటేజిని రద్దు చేసిన సంగతి తెలిసిందే. కరోనాతో విద్యా స ంస్థలు మూసివేయడం, ఆన్‌లైన్ క్లాసులను నిర్వహించారు. ఫలితంగా ఎంతో మంది విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారు. విద్యా స ంస్థలు మూతపడడంతో కోచింగ్‌లకు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఆన్‌లైన్ క్లాసులను సక్రమంగా వినియోగించుకున్న విద్యార్థులే కొంత మేరకు ఎంసెట్‌లో ఎక్కువ మార్కులను సాధించగలిగారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రతిపాదన మేరకు ప్రభుత్వం వేసిన కమిటీ అభిప్రాయాల మేరకు ఇంటర్ వెయిటేజిని రద్దు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ఇంటర్ బోర్డులు సకాలంలో ఫలితాలను విడుదల చేయకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. దీంతో ఇంటర్ వెయిటేజిని రద్దు చేయక తప్పలేదు. కాగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా విద్యార్థులకు ఎంసెట్‌లో శిక్షణ ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. గత మూడేళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సాయంత్రం వేళల్లో గంట సేపు లెక్చరర్లు ఎంసెట్‌లో శిక్షణ కూడా ఇస్తున్నారు. మంచి మార్కులు సాధించాలని లెక్చరర్లు ప్రత్యేకంగా మెటీరియల్‌ను సిద్ధం చేసి భోదిస్తున్నారు. ప్రైవేట్ కళాశాలల్లో ఎంసెట్‌కు విద్యార్థులను సిద్ధం చేసినట్లుగానే ప్రభుత్వ కళాశాలల్లో కూడా ప్రారంభించారు. కొంత మేరకు విద్యార్థులకు న్యాయం జరుగుతుంది. వెయిటేజి రద్దు చేయడంతో ఎంసెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగానే విద్యార్థులు సీట్లు పొందే అవకాశం ఉంటుంది.

**కార్పోరేట్ విద్యార్థులకు ప్రయోజనం**
**: విద్యావేత్త సేకు శ్రీనివాసరావు**



రాష్ట్ర ప్రభుత్వం ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు వెయిటేజి లేకుండా శాశ్వతంగా రద్దు చేస్తూ జీవో జారీ చేయడం కార్పోరేట్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు ఇంటర్‌లో అధిక మార్కులు పొందినప్పటికీ ఎంసెట్ స్థాయిలో కోచింగ్ లేకపోవడం కార్పోరేట్ విద్యార్థులకు లాభం జరుగుతుంది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గ్రామీణ ప్రాంత కళాశాలల్లో పూర్తి స్థాయి భోదన లేనందున ప్రభుత్వం వెంటనే జీవోను ఉపసంహరించుకోవాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంసెట్‌లో సీటు రాదని అప్పుల పాలై కార్పోరేట్ కళాశాలల్లో చేరితే వారి భవిష్యత్ అంధకారంలోకి పోయే అవకాశం ఉంది. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచన చేసి జీవోను ఉపసంహరించుకోవాలి.



## మదీన మసీద్‌లో ముస్లిం సోదరులకు దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

రంజాన్ సందర్భంగా నల్లగొండ పట్టణ మదీన మసీద్‌లో గురువారం ముస్లీం సోదరులకు ప్రభుత్వం తరపున దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్.పి అపూర్వ రావు, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఆర్‌డిఓ జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్షలు చేసి ప్రార్థనలు నిర్వహిస్తారని అన్నారు. మతసామరస్యం లౌకికవాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు పరిపాలన మార్గ దర్శనంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా ఉందని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజల సుఖసంతోషాలతో, ధైర్యంగా ఆత్మ విశ్వాసంతో ఉంటే ఆరోగ్య వంతమైన సమాజం ఉంటుందని విశ్వాసంతో పరిపాలన సాగిస్తున్న నాయకుడు కేసిఆర్ అని తెలిపారు. ప్రజలు అందరూ కలిసి మెలిసి సుఖసంతోషాలతో, సోదర భావంతో కలిసి మెలిసి ఉండాని ఒకరి ఆచార సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్, రంజాన్, హిందువులు అన్ని మతాలను సమాన దృష్టితో గౌరవిస్తూ పండుగలను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ తరపున విందు ఏర్పాటు చేస్తుందని అన్నారు. నల్లగొండ జిల్లాలో అన్ని పట్టణాలలో ఇఫ్తార్ విందు నిర్వహించుకుంటు నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరూ కలిసి ఐక్యతతో ఉండాలని సమాజానికి దేశానికి హితమని, తెలంగాణ ప్రజలు ఆదర్శంగా ఉండాలని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎంత మంది రైతులు ఎంత పరిమాణంలో ధాన్యం తీసుకువచ్చారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణం కొనుగోలు చేశారు. మిల్లులకు తరలింపు తదితర విషయాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేమశాతం, నాణ్యతా ప్రమాణాలు పరీక్షించి నిర్ణీత తేమశాతం వచ్చిన ధాన ్యం తూకం వేసి కొనుగోలు చేసిన వెంటనే మిల్లుకు తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం తరలింపుకు లారీలు పెంచాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం కతాల్‌గూడలోని బాలాజి రైస్ మిల్లును తనిఖీ చేశారు. జిల్లాలో ఐకెపి ద్వారా 121, పిఎసిఎస్‌ల ద్వారా 114 మొత్తం 235 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 45,068 మెట్రిక్ టన్నుల ధాన్యం 5248 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు, 41677 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు రవాణా చేసినట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల డిఎం నాగేశ్వరరావు, డిఆర్‌డివో కాళిందిని, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**





మృతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కుసుమ మల్లేష్ (59), కుసుమ అవినాష్ (35)గా గుర్తించిన పోలీసులు సంఘటన స్థలానికి చెరుకొని డెడ్‌బాడీలను నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారులో వరంగల్ నుంచి హైద్రాబాద్ వెళుతుండగా యాక్సిడెంట్ జరగినట్లు తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై గోపికృష్ణ తెలిపారు.

# యుద్ధ ప్రాతిపదికన ఆపరేషన్ థియేటర్ మరమ్మతులు చేయించాలి

**కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జీ దైద రవీందర్**



*నకిరేకల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:* నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌లో అగ్ని ప్రమాదం జరగగా ఆసుపత్రిని సందర్శించి యుద్ధ ప్రాతిపదికన ఆపరేషన్ థియేటర్ మరమ్మతులు చేసి రెడీ చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జీ దైద రవీందర్ డిమాండ్ చేశారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్‌లో అగ్ని ప్రమాదం జరిగి ఏసి, బిపి మిషన్ మరియు ఆపరేషన్ పరికరాలు కాలిపోవటం బాధాకర మన్నారు. దాదాపు 2లక్షల మంది ఉన్న నియోజక వర్గ ప్రజలందరికీ వైద్య సేవలు అందించాల్సిన నకిరేకల్ ఏరియా ఆస్పత్రిపై ఇంత నిర్లక్ష్యమా అని అన్నారు. 30పడకల నుండి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికి కనీస సౌకర్యాలు లేవు. ఆస్పత్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే ఒకసారి కూడా ఆసుపత్రిని సందర్శించి రివ్యూ చేయకపోవడం బాధాకరమన్నారు. ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్ లో అగ్ని ప్రమాదం జరిగి ఏసి మరియు ఆపరేషన్ పరికరాలు కాలిపోయి ఆపరేషన్లు ఆగిపోయి రోగులు ఇబ్బందులు పడుతుంటే యుద్ధ ప్రాతిపదికన ఆపరేషన్ థియేటర్‌ను పునరుద్ధరణ చేయాల్సిన ఆసుపత్రి కమిటీ 3 రోజుల నుండి ఏమి చేస్తుందన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో ప్రక్కనే నైట్రిక్ ఆక్సైడ్ సిలిండర్ ఉంది మంటలు దానికి అంటుకుని ఉంటే పెను ప్రమాదం సంభవించేది. వెంటనే ఆస్పత్రిని ఎమ్మెల్యే సందర్శించి రోగులకు ఇబ్బందులు తొలగించాలని, ఆస్పత్రిపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. వీరితో పాటు మాజి సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, ఎండి యూసుఫ్, దీకొండ ధనమ్మ, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, దైద సురేష్, చెరువల్లి సైదులు, పశుపతి, పందిరి సతీష్, నల్లగొండ సాయి, పట్టేటి వెంకటేష్, మధు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



*నకిరేకల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:* నకిరేకల్ మున్సిపాలిటీ 7వ వార్డు, బాబాసాహెబ్‌గూడెం స్థానిక పాఠశాలలో నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సహకారంతో 7వ వార్డు కౌన్సిలర్ కొండ శ్రీనుగౌడ్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమంలో డాక్టర్లు మొదటిరోజు అధిక సంఖ్యలో 132 మందికి కంటి పరీక్షలు చేశారు. ఇందులో 38 మందికి ఉచితంగా కళ్ళ అద్దాలు పంపిణీ చేశారు. 19మంది పురుషులు, 13 మంది స్త్రీలకు కంటి సమస్య ఉండగా, సర్జరీ (కంటి ఆపరేషన్) కోసం రిఫర్ చేశారు. అలాగే నలుగురు పురుషులు, ఐదుగురు స్త్రీలకు కాటరాక్టు సమస్యగా గుర్తించారు. కంటి సమస్య మరియు కాటరాక్టు సమస్య ఉన్న వారిని డాక్టర్లు కంటి ఆపరేషన్ కోసం నల్లగొండ ప్రభుత్వ వైద్యశాలకు రిఫర్ చేశారు. 7వ వార్డు కౌన్సిలర్ కొండ శ్రీను గౌడ్ మాట్లాడుతూ తెలంగాన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తిలింగయ్య సహకారంతో ఈరోజు కంటి పరీక్షలు చేయించుకొని సర్జరీ అవసరం ఉన్నవాళ్ళు నల్లగొండ ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేసుకొని కళ్ళజోళ్ళు పొంద వలసిందిగా వార్డు ప్రజలకు తెలియజేశారు. రేపు కూడా కంటి వెలుగు కార్యక్రమం కొన సాగుతుందని వార్డు ప్రజలకు చెప్పారు. ఈకార్యక్రమంలో సూప ర్వైజర్ శ్యాంసుందర్, డాక్టర్ దివ్య, హెచ్ఇఒ నరసింహ చారి, స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్, ఏఎన్ ఎంలు, ఆశావర్కర్లు, లింగరాణి, మున్సిపల్ సిబ్బంది, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ఏదుల వెంకటరమణ, నర్ర నరసింహ, మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కె జహంగీర్, మట్టిపల్లి నరేష్, వార్డు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వివోఏల సమ్మెకు తిప్పర్తి ఎంపిటిసి I పల్లె యల్లయ్య మద్దతు

*తిప్పర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*




ఐకెపి వివోఏల సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె యల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఆఫీసు ముందు వివోఏ నాలుగో రోజు సమ్మెకు మద్దతిచ్చి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకెపి వివోఏలా సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న సమ్మెకు పూర్తిగా మద్దతు తెలియజేయటం జరిగింది. వెంటనే వివోఏల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వివోఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంబేద్కర్ పల్లపు వెంకన్న, వివోఏ జిల్లా నాయకులు మంత్రాల మంగమ్మ, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత, అవుట సైదులు, సువర్ణ సామ్రాజ్యం పర్వరాం, జానకమ్మ, రాణిపుష్ప, లక్ష్మి, రమాణ, నాగమ్మ, హేమలత, విజయ,సంధ్య,రేణుక, అనిత, అన్నపూర్ణ, రమణ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు

*నకిరేకల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొని కేక్ కట్ చేయటం జరిగినది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంట్ కమిటీ కార్యానిర్వహణ కార్యదర్శి నక్కరాంబనేష్ ముదిరాజ్, నకిరేకల్ పట్టణ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు నకిరేకంటి సతీష్‌కుమార్, యస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, పట్టణ నాయకులు కస్తూరి మోహన్, సురేష్ క్రిస్టారాజు, తదితరులు పాల్గొని చంద్రబాబు నాయుడు జన్మదిన కార్యక్రమం జయప్రదం చేయనైనది.

## ఈద్గా వద్ద ఏర్పాట్లు చేయాలి

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. గురువారం పట్టణంలోని ఈద్గా, మసీదులవద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కావాల్సిన తాగు నీరు, విద్యుత్ లైట్లు, పెయింటింగ్ తదితర పనులను త్వరగా పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ అశోక్, నరసింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ ప్రవీణ్, జెపీవో ఖాదర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ముర్తుజా, శంకర్, హరితహారం, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జైవీర్‌రెడ్డి

*నిడమనూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెనిగండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రాజన్నగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో జరుగుతున్న ఆలస్యాన్ని గమనించి తక్షణమే అక్కడి నుండే జిల్లా అధికారులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. హమాలీల సమస్యలు పరిష్కరించాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, జడ్పీటీసి రామేశ్వరి మట్టారెడ్డి, సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, శివమారయ్య, ఎంపిటిసి విశ్వనాథుల రమేష్, లక్ష్మీనారాయణ, మోసాల శ్రీనివాస్, మజ్జిగ దయాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, కొత్తపల్లి యాదగిరి, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి బోర్ వేయించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ఎంఆర్ఓ, ఎంపిడిఓ పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ప్రజలకు మరియు మండల కేంద్రంలో గల ప్రజలకు తాగునీటి అవసరాలకు ఇబ్బంది కాకూడదని నాగార్జున సాగర్ శాసన సభ్యులు నోముల భగత్ ఆదేశాలనుసారం ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు వెలుగు రవి, సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఎంపిడిఓ శ్రీపాద సుధాకర్, మాజీ ఎంపిపి సామల బోజ్జయ్య, సర్పంచులు జక్కల బాస్కర, పద్మ వెంకటేశ్వర్లు, సీనియర్‌నాయకులు మేకల వెంకట్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సిరాజ్, మునీర్, సయ్యద్‌బాబా, పగిడిమర్రి మహేష్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

*మర్రిగూడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలు గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బర్త్‌డే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు అని తెలిపారు. తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య, మండల నాయకులు పుప్పాల యాదయ్య, ఎండి షర్ఫుద్దీన్, కాసర్ల అంజయ్య, బూరెల మల్లేష్, నక్క రాములమ్మ, ఏడుకొండలు, పంగ కృష్ణయ్య, గునగంటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ సమగ్రాభివృద్దే లక్ష్యంగా సిపిఐ నిరంతర ఉద్యమాలు

### : సిపిఐ జాతీయ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

*చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై, కృష్ణా నదిపై చేపట్టిన ఎస్‌ఎల్‌బిసి, డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా చర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి మునుగోడు నియోజవర్గంలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో సిపిఐ నిరంతర ఉద్యమాలను నిర్వహిస్తుందని సిపిఐ జాతీక సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గురువారం చౌటుప్పల్‌లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు కె.శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములుతో కలిసి ఆయన ప్రారంభించారు. సిపిఐ పాదయాత్రకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు, సిపిఎం నాయకులు దోనూరి నర్సిరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో




వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. నికర జలాలు లేక చేపట్టిన ప్రాజెక్టులు నిరుపయోగంగా ఉంటున్నాయన్నారు. కృష్ణా జలాల్లో తెలగాణ వాటాను తేల్చి ఈ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసి సాగునీరు అందిం చాలన్నారు. ఇంటి స్థలం ఉన్న పేదలందరికీ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలను ఇవ్వాలని, రైతుకలు రూ.లక్ష మాఫీని ఏకకాలంలో మాఫీ చేయాలన్నారు. ధరణి పోర్టల్‌ను సవరించి రైతుల భూ సమస్యలను సత్వరం పరిష్క రించాలన్నారు. చౌటుప్ప ల్‌లో ప్రారంభమైన పాదయాత్ర గుడిమల్కాపురం మీదుగా కోతులా పురం గ్రామంలో రాత్రి బస చేయ నుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నా కర్‌రావు, నియోజవకర్గ ఇంచార్జీ నెల్లికంటి సత్యం, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాస్, బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖం రెడ్డి, లోడంగి శ్రావణ్‌కుమార్, ఆర్.అంజాచారి, రామచంద్రం, వెంకటేశ్వర్లు, రమ, దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ, పిల్లి శంకర్, రామ లింగం, బద్దుల సుధాకర్ యాదవ్, రహమాన్, టంగుటూరి రాములు, పాపగల్ల శంకరయ్య, భిక్షపతి, దాసరి అంజయ్య పెద్ద సంఖ్యలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండాలేమూరు నుంచి చౌటుప్పల్‌కు ఆర్టీసి బస్సు సేవలు పొడిగింపు

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

ఇబ్రహీంపట్నం నుంచి బండాలేమూరు మీదుగా నారాయణపురం వరకు ఉన్న బస్సు సర్వీసును చౌటుప్పల్ వరకు పొడిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఆర్టీసి డిపో మేనేజర్ అశోక్‌రాజు తెలిపారు. గతంలో ఈ రూట్లల్లో ఆర్టీసి బస్సు నడిచేదని, కరోనా సమయంలో మూడేళ్ల క్రితం బస్సు సర్వీసు రద్దు అయ్యిందన్నారు. ఇటీవల సిసిఎం నాయకులు ఆర్టీసి ఎండి.సర్జనార్‌ను కలిసి విన్నవించగా మార్చి 1వ తేదీ నుంచి బస్సు ప్రారంభించారు. కాగా ఈ మేరకు అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచు కృష్ణ, ఆర్టీసి అధికారులు సత్తయ్య, సదానందంలు బస్సు రూటును గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి బండాలేమూరు నుంచి నారాయణపురం, చౌటుప్పల్ వరకు బస్సు సర్వీసు నడుపనున్నట్లు తెలిపారు. అదే విధంగా నైలాట్ట్ చిల్లాపురంలో కాకుండా గట్టుప్పల్‌లో చేసు_ందన్నారు. ఈ బస్సులు వచ్చి పోయే సమయాల్లో కొన్ని మార్పులు చేసిటన్లు ఆయన తెలిపారు. గతంలో ఇబ్రహీం పట్నం నుంచి 12 గంటలకు బయలదేరేదన్నారు. ఇప్పుడు 11.30 నిమిషాలకు బయలుదేరుతుందన్నారు. తిరిగి చౌటుప్పల్ నుంచి మధ్యాహ్నం 1.45 నిమిషాలకు బయలే దురి అదే రూటులో ఎంజిబిఎస్ డిపోకు వెళ్తుంద న్నారు. అదే రూటులో ఇబ్రహీం పట్నం నుంచి రాత్రి 7 గంటలకు బయలుదేరి చిల్లాపురంలో కాకుండా గట్టుప్పల్‌లో నైటాల్ట్ చేసు_ందన్నారు. ఉదయం



5.30 గంటలకు బస్సు బయలు దేరుతుందన్నారు. ఈ రూటులో ఉన్న ప్రజలు, ప్రయాణికులు ఆర్టీసి బస్సు సేవలను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. బస్సు వేళలల్లో మార్పు చేసినందుకు ఆర్టీసి అధికారులకు మాజీ సర్పంచు పొచమోని కృష్ణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# కంటి వెలుగు శిబిరాలకు అనూహ్య స్పందన

*బీబీనగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాలకు గ్రామాల్లో అపూర్వ స్పందన లభిస్తుందని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి చూపు సమస్యలు గ్రామాల్లోని ప్రజలకు ఉండకూదన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, వైద్యాధికారి డా॥ఇందిర, స్థానిక సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# బట్టుగూడెం ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం

*బీబీనగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం బట్టుగూడెం గ్రామంలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో ఒక్క సారిగా క్షేద్ర పూజల కలకలం రేగింది. గురువారం ఉదయం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలకు చేరుకునే సరికి పాఠశాలోని గుమ్మం ముందు పసుపు, కుంకుమ, కోడిగుడ్లు, బియ్యం, నిమ్మకాయలు, నాణేలు ఉండటం గమనించారు. దీంతో తీవ్ర భయాందోలనకు గురై పాఠశాలత ప్రధానోపాద్యాయులు రాజశేఖర్‌రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో పోలీససులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ సైదులు తన సిబ్బందితో కలిసి పాఠశాల స్పందించి మూఢ నమ్మకాలను విడాలని, గ్రామంలో సిసి కెమరాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి ఘనటలు చోటు చేసుకోకుండా పూర్తిగా నివారించవచ్చని ఆయన సూచించారు. గురువారం అమవాస్య కావడంతో దుండగులు క్షేద్ర పూజలకు పూనుకున్నట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు.



# ఘనంగా ఇఫ్తార్ విందు

*చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని పిబి.గార్డెన్స్‌లో చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు చెందిన ముస్లీం సోదరులకు ప్రభుత్వం గురువార ం రాత్రి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ చాంబపర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఉపవాస దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకోవాలన్నారు. ముస్లీం సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, నారాయణపురం తహశీల్దార్ శ్రీనివాసరాజు, నారాయణపురం జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్, కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, షాదీకాణా చైర్మన్ ఎండి.ఖలీల్, ముస్లీం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మసీదుగూడెంలో జెడ్పీటిసి కోటా కింద డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభం

*చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి తన కోటా నిధులు రూ.4.20 లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బద్దం కొండల్‌రెడ్డి, సర్పంచు వాకిటి భూలక్ష్మీమ్మ భూపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు తేలుకుంట్ల శ్రీధర్‌గుప్తా, వాటికి శివారెడ్డి, బక్క పుష్మమ్మ, ఎడ్ల సబిత, పంచాయతీ కార్యదర్శి కావ్య తదితరులున్నారు.

# నేలపట్లలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

*చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించాలన్న లక్ష్యంతో నిరతరం పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు తౌట వేణుగోపాల్, ఎంపిటిసి తడక పారిజాత మోహన్, బిఆర్‌స్ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, ఉప సర్పంచు రంగం అంబాలు, ఆంజనేయులు, చిన్నం బాలరాజు, పబ్బతి వెంకటేశం, మాజీ సర్పంచు గుండు మల్లయ్యగౌడ్, కప్పల శ్రీనివాస్‌గౌడ్, గంగాపురం నాగేష్, అరుణ, లింగేశ్వర్, లావణ్య, రాములు, స్వామి, లింగస్వామి, ఉపేందర్, శివశంకర్ తదితరులున్నారు.

## రెండు రోజులు మార్కెట్‌కు సెలవులు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త

రంజాన్ పండుగను పురస్కరించుకోని మార్కెట్ యార్డుకు 22 శనివారం, 23 ఆదివారం సెలవులు ఉంటాయి. కాబట్టి రైతులు మార్కెట్‌కు ఏలాంటి సరుకులు తీసుకరావద్దని మార్కెట్ ఇన్‌చార్జి సెక్రటరీ డి.సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవేళ మార్కెట్‌కు సరుకులు తెచ్చిన యెడల ఖరీదు, కమిషన్ దారులే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

## నేడు అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి 20 ప్రభాతవార్త

నేడు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు సూర్యాపేట రోడ్డులోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో సిపిఆర్ కార్డోపుమొనరి రెస్యుటేషన్ కార్యక్రమంపై అవగాహన ఉంటుందని ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని వైద్యాధికారి డాక్టర్ మల్లెల వందన ఒక ప్రకటనలో తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

శాలిగౌరారం 20 ప్రభాతవార్త



ఒక సామాన్యమైన కల్లు గీత కార్మికుడిగా ఉద్యమం ప్రారంభించి బహుజన, రాజ్యాధికారం కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన మహా నీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని వల్లాల గ్రామంలో ప్రతిష్టించనున్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి చంద్రం ఫౌండేషన్ చైర్మెన్, తిప్పర్తి మండల మాజీ జడ్పిటిసి తండు సైదులుగౌడ్ లక్ష రూపాయల విరాళం ప్రకటించాడు. అనంతరం వల్లాల గౌడ సంఘం సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లాల ఎంపిటిసి మాదగోని కవిత రామలింగం గౌడ్, మాజీ సర్పంచ్‌లు కట్టంగూరి యాదగిరిగౌడ్, బొడిగె వెంకటేశ్వర్లుగౌడ్, వల్లాల గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనుగౌడ్, పాల సొసైటీ మాజీ చైర్మెన్ ప్రశాంత్‌గౌడ్, వార్డు సభ్యులు శివరాణి నాగయ్యగౌడ్, గౌడ సంఘం సభ్యులు వెంకటేశ్వర్లుగౌడ్, సైదులుగౌడ్, గోపిగౌడ్, రమేష్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, ఆలుదాసు రమేష్‌గౌడ్, రాములుగౌడ్, దామోదర్‌గౌడ్, వీరబాబు గౌడ్, శ్రీనుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లీం సోదరుల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మెన్, తహసీల్దార్ రమణరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందు తిరుమలగిరి పాత గ్రామం మసీదులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల కతీతంగా రంజాన్ పండుగకు దుస్తుల పంపిణీతో పాటు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిందని చెప్పారు. రేపు జరిగే రంజాన్ వేడుకలను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు వై.నరేష్, కొమ్మినేని సతీష్‌కుమార్, పాలేపు చంద్రశేఖర్, కందుకూరు లక్ష్మయ్య, నరోత్తంరెడ్డి, ఎస్ఐ శివకుమార్, సందీప్‌నేత ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ 20 ప్రభాతవార్త

అంగనివాడి కేంద్రాలలో బాలింతలకు చిన్నారులకు ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా అందించే పోషకాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిదర్‌రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని అంగనివాడి కేంద్రంలో నిర్వహించిన అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పోషక విలువలు ఉన్న పదార్థాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అట్టి పదార్థాలైన పాలు, గుడ్లు, బాలామృతం, మురుకులు వంటివి వినియోగించుకోని శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్లు, ఆయాలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# 21వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష

ఆలేరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

పట్టణ మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే అండర్‌పాస్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం 21వ రోజుకు చేరుకుంది. దీక్షలో కూర్చున్న అండర్‌పాస్ నిర్మాణ పోరాట కన్వీనర్ బందెల సుభాష్, కమిటీ సభ్యులు కల్లెం రాజులకు బీజేపీ సీనియర్ నాయకులు తోట వెంకయ్య దళిత మోర్చ అద్యక్షులు పస్తం ఆంజనేయులు పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే మున్సిపాలిటీ పాలకవర్గ ప్రజాప్రతినిధులు విఫలం చెందారు అనడానికి నిలువెత్తు నిదర్శనం ఆలేరు రైల్వే అండర్‌పాస్ నిర్మాణం ఒక ఉదాహరణ అని అన్నారు. అండర్ పాస్ నిర్మాణం పూర్తయ్యే వరకు ఆందోళన



కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అండర్‌పాస్ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు, జిల్లా నాయకులు తోట మల్లయ్య, ఉపాధ్యక్షులు పగడాల శ్రీనివాస్, ఎనగందుల రమేష్, మల్‌రెడ్డి నరసింహారెడ్డి, వడ్డెమాను కిషణ్, పత్తి రాములు తతదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపాలిటీ సుందర పట్టణంగా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యేదే

### వస్పరి శంకరయ్య

ఆలేరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపాలిటీని సుందర పట్టణంగా తీర్చి దిద్దిన ఘనత ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డికే దక్కుతుందని చైర్మన్ శంకరయ్య కొనియాడారు. గురువారం స్తానిక చైర్మన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మున్సిపల్ పట్టణాన్ని అభివృద్ధిని చూసి ఒర్వలేకనే ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న 24



గంటల కరెంట్ ఆలేరు మున్సిపల్ మధిర గ్రామాలైనటువంటి ఆరవ వార్డు బహదూర్ పేట రెండవ వార్డు సాయి గూడెం లకు ఇప్పటి వరకు మున్సిపల్ లోకల్ కరెంట్ లేదంటూ ప్రస్తావించడంతో , వెంటనే ఆలేరు అభివృద్ధి ప్రదాత ప్రభుత్వం సునీత మహేందర్‌రెడ్డి కృషితో ఆరవ వార్డు, రెండవ వార్డు 24 గంటల కరెంట్ మంజూరు చేశారని చెప్పారు. ఇటీవల బహదూర్ పేటలో, సాయి గూడెంలో స్తంబాలు కూఆ వేశారని, 24 గంటల కరెంటుకు ముస్తాబు అవుతున్నాయని పేర్కొన్నారు. ఆలేరు మున్సిపల్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేనీ విమర్శించే స్థాయి బీర్లా ఐలయ్యకు లేదు

ఆలేరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి మహేందర్‌రెడ్డిని విమర్శించే స్థాయి బీర్ల అయిలయ్యకు లేదని మైనార్టి సెల్ జిల్లా నాయకులు ఎండీ ఫయాజ్ అన్నారు. గురువారం స్తానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పట్టణంలోని మైనార్టిల కోరకు మైనార్టి బాలికల గురుకుల పాఠశాల పది లక్షలతో ఈద్గా నిర్మాణం పీర్ల కొట్టాలు ముస్లింల స్మశాన వాటిక కోసం ప్రహారీ గోడ కళ్యాణ లక్ష్మీ పథకం, రాష్టంలో ఎక్కడ లేని విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతి శనివారం నిర్వహించి ప్రజల సమస్యలను తీరుస్తుంటే అవి చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సరైనది కాదని హితావు పలికారు. రాబోయే 2024 ఎన్నికల్లో మరొక్కసారి ఆలేరు నియోజకవర్గం గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

## ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

పెన్‌పహాడ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డా. కోటాచలం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం అన్ని పీహెచ్‌సీలలో జరిపే ఆరోగ్య మహిళా కార్యక్రమంలో బాగముగా పీహెచ్‌సీ పెన్‌పహాడ్‌లో ఆరోగ్య మహిళా కార్యక్రమం విజయవంతం నడుస్తుందని తెలిపారు. మహిళల నుండి విపరీతమయిన స్పందన వస్తుందని అన్నారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం ఎంపీపీ చొరవతో పీహెచ్‌సీ పెన్‌పహాడ్‌నకు మీటింగ్ హాల్‌ను మంజూరు చేశారని హాల్ పూర్తి అయి ప్రారంభోత్సవానికి సిద్దముగా ఉన్నదని మంత్రి, ఎంపీపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, డా. చంద్రశేఖర్, జిల్లా టీబీ ప్రోగ్రాం ఆపీసర్, జిల్లా అడ్మినిస్టేటివ్ ఆపీసర్, డా. బి శ్రీనివాస్‌రాజు, పీహెచ్‌సీ మెడికల్ ఆపీసర్ దామరవంతి, డాక్టర్ స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ ముస్లింల ఐక్యతకు సూర్యాపేట నిదర్శనం

### కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

సూర్యాపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



సూర్యాపేట పట్టణం హిందూ ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, తెలంగాణ రాష్ట్ర ముస్లిం నాయకులు సయ్యద్ సలీం అన్నారు. పట్టణంలో విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి సారధ్యంలో అన్ని మతాల పండుగలను ప్రజలు చాలా సంతోషంగా, కలిసిమెలిసి జరుపుకుంటున్నారని, ఐకమత్యంతో సోదరబావంతో కలిసి మెలసి జీవించడం ఇక్కడి ప్రజల జీవన విధానమని వారు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను వార్డు కౌన్సిలర్ గండూరి పావని పంపిణీ చేశారు.

## ముస్లింల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

పెన్‌పహాడ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ముస్లింల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని మసీదులో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ కనుకగా అందజేసిన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సమాజంలోని ప్రజలందరికీ సంక్షేమ పతకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ముస్లిం సోదరులు ఆనందోత్సవాల మధ్య రంజాన్ వేడుకలను జరుపుకోవాలని కోరారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

తిప్పర్తి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని గుత్తా అమిత్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నల్లగొండ జెడ్పి ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డితో కలిసి మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యాన్ని చాటేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి సమైక్యతను చాటుతుందని తెలిపారు. తిప్పర్తి మసీదు పురాతనమైనది కావడంతో గుత్తా వెంకట్‌రెడ్డి ట్రస్టు ద్వారా మసీదును తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు సోదరాభావంతో మతాలకు అతీతంగా కలిసిమెలిసి స్నేహభావం పెంపొందించుకోవాలని కోరారు. జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి మాట్లాడుతూ పురాతనమైన చరిత్ర కలిగిన మసీదుకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి మసీదు అభివృద్ధికి తన వంతు తోడ్పాటుకు



వచ్చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో మసీద్ ఇమామ్ మసీద్ చైర్మన్ బాబర్, రైతుబంధు అధ్యక్షులు ముత్తినేనిశ్యాంసుందర్, వైస్ ఎంపిపి వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, మాజీ సర్పంచ్ జాకెటి మోష, కోన జానయ్య, మోహిజు, గులాంరబ్బాని, రంజాన్, అస్గర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమ్మెలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పెద్దవూర, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

పెద్దవూర మండల కేంద్రంలో ఎమా ర్రో ఆఫీస్ నందు నిరవధిక సమ్మె నాలుగో రోజు వివోఏలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తరపున నిరవధిక సమ్మెలో పాల్గొన్న జిల్లా మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి సమ్మెలో పాల్గొని వివోఏలకు మద్దతుగా వారి సమస్యలు విని వారి ఏవైతే డిమాండ్లు ఉన్నాయో వెంటనే పరిష్కరించాలని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచి ్చన తరువాత కుందూరు జానారెడ్డి ఆధ్వర్యంలో వారి సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజుయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి రంగారెడ్డి, పెద్దవూర మండల యూత్ అధ్యక్షులు కిలారి మురళి, నియోజకవర్గ యువజన నాయకులు సల్ల హనుమంతరెడ్డి, ఎల్‌హెచ్‌పిఎస్ నియోజకవర్గం అధ ్యక్షులు నాగేశ్వర్‌నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు మేకల శ్రీకాంత్, జూపల్లి వినోద్, ఎల్లారెడ్డి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా

### ..... కంకణాల వెంకట్‌రెడ్డి

చింతపల్లి,20ఎప్రిల్, ప్రభాతవార్త:




కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని చాకలి శేరిపల్లి గ్రామంలో ముస్లీం మైనార్టీ సోదర సోదరీమణులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ,అదేవిదంగా కుర్మపల్లి గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పూలే యాదయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ముస్లీం కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సర్వమతాల ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని , వారి ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. ఈ కార్యకమ్రంలో మైనార్టీ అధ్యక్షులు చాంద్‌పాషా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతకుంట్ల విజయ్, బాదేపల్లి నీరంజన్ , శ్రీను, మల్లయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ వీరేటి మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు అజిత్ పాషా,. మోహిన్‌పాషా, కొండరి లింగం, జాంగీర్, బిఆర్ఎస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలి

### ఎంపీడీఓ వెంకటాచారి

మోతె, ఏప్రిల్

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు జరిగే మండల సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అదికారులు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీఓ వెంకటాచారి కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించుకోనుటకు సభ వేదిక సర్వసబ్య సమావేశ మని తెలిపారు. ఈ సమావేశం మండల పరిషత్ అద్యక్షులు ముప్పాని ఆశ అద్యక్షతన జరగనున్నదని పేర్కొన్నారు.

## డిగ్రీలో అత్యధిక ఫలితాలు సాధించిన సాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల

నాగార్జునసాగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ డిగ్రీ ఫలితాలను 19వ తేదీ సాయంత్రం విడుదల చేయగా ఆ ఫలితాలలో వివిధ గ్రూపులలో మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల నల్లగొండ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ రజనీకాంత్ తెలిపారు. అనంతరం గ్రూపుల వారీగా విద్యార్థులు సాధించిన వివరాలను తెలిపారు. ఎంపీసీ 8,16 ఉదయ్, ఎంపీసీఎస్ 9,04 సచిన్ సెకండ్ ర్యాంక్‌లో నిలిచారని, బిజెడ్‌సిలో 8.72 కిషోర్, 8.72 సిహెచ్.రఘు, బిజెడ్‌జి 8.72 మనోహర్, 8.72 జి.సందీప్, బీకాం సిప పి.తరుణ్, 9.52 కాలేజీ టాపర్ కామర్స్, బిఏ, టి.యశ్వంత్ 8.92 ఉత్తమ ర్యాంకులు సాధించారని డిగ్రీ కళాశాల ఏటిపి చంద్రశేఖర్ సంతోషం వ్యక్తం చేశారు. నాతో పాటు కలిసి కష్టపడి విద్యార్థులు జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు.

## దేవేందర్ యువసేన ఆధ్వర్యంలో రంజాన్ తోఫా

చింతపల్లి,20ఎప్రిల్, ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకు గురువారం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలో 12మంది ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫాను దేవేందర్ యువసేన ఆధ్వర్యంలో నాయుకులు చింతకుంట్ల రాకేష్, కోన్‌రెడ్డి సోమలింగం, బిఆర్ఎస్ నాయకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విడిఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవేందర్ నాయక్ నిరుపేదలకు అండగా ఉంటారని,నిరుపేదల సంక్షేమం కోసం ఫౌండేషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. మండలంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఫౌండేషన్ ముందుటుందని తెలిపారు. ఈ కార్యకమ్రంలో మైనార్టీ సంక్షేమనాయకులు సిద్దిక్, మైబూబ్ అలీ, జంగిర్,పాషా, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే చిరుమర్తి జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను మండలంలోని సుంకెనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పంతంగి మదనాచారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కెట్‌పల్లిలోని అనాథ వృద్ధాశ్రమంలో సర్పంచ్ కక్కిరేణి బొందయ్య చేతుల మీదుగా వృద్ధులకు పండ్లు, గుడ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంబాల నర్సింహ, సింగిల్ విండో డైరెక్టర్ కక్కిరేణి రాములు, విద్యాకమిటీ చైర్మన్ ఆవుల లింగస్వామి, కోఆప్షన్ సభ్యుడు యాకారి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

చిట్యాల రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిట్యాల ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్‌చ పేరేపల్లి మాజీ సర్పంచ్, కారి ్మక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్‌గౌడ్, ఉపసర్పంచ్ ఆనగంటి కిరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు అంతటి శివకుమార్‌తో పాటు పలువురు కార్యకర్తలు ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే చిరుమర్తి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు.

## కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి

కేతేపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కమిటి సభ్యులను జిల్లాల వారిగా ఇంచార్జీలుగా నియమించడం జరిగింది. కిసాన్ కాంగ్రెస్ పార్టీని ఆయా జిల్లాలో బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి బలోపేతం చేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారానికి తీసుకరావడానికి కృషి చేయడానికి కమిటి సభ్యులను నియమించడం జరిగింది. దానికి తోడుగా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డిని నల్లగొండ జిల్లా మరియు యాదాద్రి భువనగిరి జిల్లాకు ఇంచార్జిగా నియమించడం జరిగింది. దీనికి సహకరించిన పార్టీ పెద్దలకు జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## రంజాన్ తోఫా పంపిణీ

ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎంపీపీ మర్ల స్వర్ణలత అన్నారు. గురువారం మండల తహాశీల్దార్ కార్యాలయంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహాశీల్దార్ పుష్ప ఎస్ఐ యాదవ్‌రెడ్డి, ఎంపీడీఓ మల్సూ ర్‌నాయక్, సర్పంచ్ తంగల వీరారెడ్డి, ఎస్‌కే మీరా, మర్ల చంద్రారెడ్డి, మోహినుద్దీన్, పాష, దస్తగిరి, బసీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

చిట్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



వివోఏల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నాలుగు రోజులుగా ఐకెపి వివోఏలు చేస్తున్న సమ్మెకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. గత 25 ఏళ్లుగా పాలక ప్రభుత్వాలు నెలకు రూ. 3900 ఇచ్చి వెట్టిచాకిరీ చేయించుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని లేని యెడల భవిష్యత్‌లో వారు చేసే ఆందోళన, పోరాటాలకు సీపీఎం రాజకీయాలకతీతంగా పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్య దర్శులు ఎదుల్ల లక్ష్మి, గుడిసె సువర్ణ, నాయకులు పాకాల సత్య నారాయణ, వనజకుమారి, గుడిసె పద్మ, దేశపాక సత్తమ్మ, వడ్డెగాని విజయ, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పాదయాత్రకు ఏఐటియుసి సంఘీభావం

చౌటుప్పల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై సిపిఐ ఆద్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ఏఐటియుసి సివిల్ సప్లై హామాలీ యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ మేరకు గురువారం చేపట్టిన పాదయాత్రలో వారు భాగస్వాములై ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, యూనియన్ జిల్లా నాయకులు పాపగల శంకరయ్య, కస్తూరి శంకయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, ఇరిగి సంజీవ, కె.స్వామి, కె.ఈశ్వర్, ఆరుట్ల నరేష్, పాపగల్ల స్వామి, మేడి మహేష్, ఆటర్ల బాబు, కె.శ్రీకాంత్, అబ్బాస్, యాదయ్య, లింగస్వామి, ఎర్ర ధనమ్మ తదితరులున్నారు.

## ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



అంగన్‌వాడీలను మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చోరవ చూపుతుందని సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్ అన్నారు. అల్లందేవిచెర్వులోని అంగన్‌వాడి సెంటర్‌లో గురువారం చిన్నపిల్లల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలన్నారు. ఈ కేంద్రాల ద్వారా పిల్లల శారీరకంగా, మానసికంగా ఎదుగుదలకు దోహదపడుతంఉదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ నిర్మల, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్ ప్రేమలత, వార్డు సభ్లుయు గుండు జయమ్మ, ఆశా వర్కర్లు సుర్వి లావణ్య, కారోబార్ ఏర్పుల రమేష్ తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెం గ్రామానికి చెందిన నాగిళ్ల కృష్ణ అనారోగ్యంతో భాదపడుతూ ఇటీవల మృతి చెందారు. కృష్ణ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకులతో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, నూతి సైదులు, అమరోజు నవీన్‌కుమార్, కూరెళ్ల యాదయ్య, తడూరి చంద్రం, కొసనం అశోక్, అమరోజు మదన్, దగ్గుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల అభివృద్దే సీఎం కెసిఆర్ ధ్యేయం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



అన్నదాతల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కెసిఆర్ పనిచేస్తున్నారని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర మ్రన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూర్, సుంకెనపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుభీమా, రెండు పంటలకు సాగునీరందిస్తూ గిట్టుబాటు ధరలు కల్పిస్తుందన్నారు. గతంలో పనిచేసిన ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రత్నం పుష్పమ్మ నర్సింహ, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామి, ఏఈవో వీణ, సీఈవో దంటిక రాజమల్లయ్య, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు, డైరెక్టర్లు బొడిగె సైదులు, దోర్నాల రామచంద్రం, యాకారి మార య్య, కూరాకుల అంజయ్య, గడకారి చంద్రయ్య, గోపగోని శేఖర్, కక్కిరేణి రాములు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, రైతుబంధు సమితి గ్రామశాఖ అధ్యక్షుడు భీమిడి చిన్నవెంకటరెడ్డి, కుంభం భాషయ్య, బుస్సు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన క్రియ సాధనతో ఒత్తిడి దూరం

చిట్యాల రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



సుదర్శన క్రియను నిత్యం సాధన చేయడం ద్వారా మనలోని మానసిక, శారీరక ఒత్తిడిని దూరం చేసుకుని ఉల్లాసవంతమైన జీవితాన్ని పొందవచ్చని ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు గురూజి అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన హ్యాపీనెస్, సుదర్శన క్రియ, యోగా, మెడిటేషన్ వేసవి శిబిరం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని హాజరైన వారితో సాధన చేయించి మాట్లాడారు. జీవితంలో మార్పు రావాలంటే అందరూ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వారా హ్యాపీనెస్ సుదర్శన క్రియ సాధనను నేర్చుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన వారికి రవిశంకర్ గురూజి కనుగొన్న సుదర్శన క్రియ పద్ధతులను తెలిపే పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు కిషోర్, పొట్లపల్లి నర్సింహ, నీలకంఠం నరేష్, మైల సత్తయ్య, నారాయణ, రమేష్, నాగచారి, చంద్రయ్య, మోర ధనుంజయ్, గుండెబోయిన నర్సింహ, మర్రి హరీష్‌రెడ్డి, రాచమల్ల జానయ్య, లడే రాములు, ఆవుల జానయ్య, వెంకటేష్, సిద్దగాని అశోక్, పాముగండ్ల వెంకన్న, పాకాల దినేష్, బెలిజ సత్యనారాయణ, ఉయ్యాల లింగస్వామి, రాచమల్ల శ్రీనివాస్, మాదగోని లింగస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినర సందర్భంగా రక్తదానం చేసిన యువత

చిట్యాల రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం నార్కెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన శ్రీరామలింగేశ్వరస్వామి ఉత్సవ కమిటీ చైర మ్రన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, పిట్టంపల్లికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డిలతో పాటు పలువురు యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్ల రక్తదానం మిన్న అని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇతరులకు ప్రాణదాతలు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పాలెం మల్లేష్‌గౌడ్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్‌గౌడ్, నాయకులు చిత్రగంటి ప్రవీణ్, నమ్ముల అనిల్, సింగిరెడ్డి గోపిరెడ్డి, దేవతల శ్రీను, నరేష్‌రెడ్డి, బండ శివ, బండ సురేష్, గోలి అరవింద్, కుమార్, శ్రీకాంత్, స్వామి, పంతంగి ప్రణయ్, నమ్ముల సునీల్, పంతంగి పవన్, వసంత్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## కేరళలో చిరుమర్తి జన్మదిన వేడుకలు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను చిట్యాల మండలానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని అలపి పట్టణంలో పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతి నిధులతో కలిసి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నకిరేకల్ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని, ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు షేక్ మోసీన్, ఎంపిటిసి గొలనుకొండ దశరథ, సీనియర్ నాయకులు మర్ల రాంరెడ్డి, ముద్దసాని వెంకటరమణారెడ్డి, ఉప్పరబోయిన స్వామి, ఏళ్ల సత్య నారాయణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ రావుల మధుసూదన్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు

చిట్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను చిట్యాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక కనకదుర్గ దేవాలయం సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరి, బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ఆవుల ఐలయ్య, పొన్నం లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌన్సిలర్లు పందిరి గీత రమేష్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సిలివేరు మౌనిక శేఖర్, బిఆర్ఎస్ నాయకులు కర్నాటి ఉప్పల్‌రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, జిట్టా చంద్రకాంత్, గుండెబోయిన సైదులు, పాటి మాధవరెడ్డి, రుద్రవరం యాదయ్య, తుమ్మల నాగరాజు, దాసరి నరసింహ, షీలా సత్యనారాయణ, బొర్రారెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, జెయ్యారపు శివప్రసాద్, ఎండి ముబీన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలను కాపాడుకోవడం బాధ్యత

### - మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



ప్రకృతి సమతుల్యతకు తోడ్పడే మొక్కలను కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అని హుజూర్‌నగర్ మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారికి మధ్యలో వేసిన చెట్లను పశువులు తినకుండా రక్షణగా ట్రీగార్డ్‌ను కమీషనర్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు అధికంగా ఉన్నందున మొక్కలు చనిపోకుండా రోజు రెండు పూటలా నీరు పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా పశువుల యజమానులు వాటిని రోడ్డు మీద నిర్లక్ష్యంగా వదిలివేయరాదని, మొక్కలను తినకుండా వాటి యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరానెమెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రేమ్‌సింగ్ మృతి విచారకరం, దిగ్బ్రాంతి

*మేళ్ళచెరువు ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉమ్మడి మండలానికి మండల వైద్యాధికారిగా చాలాకాలం నుండి పని చేస్తున్న డాక్టర్ ప్రేమ్‌సింగ్ గురువారం తెల్లవారుజామున అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందటం చాలా బాధాకరమని, విచారకరమని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి పద్మ గోవిందరెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకర రెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు నివాళులర్పించి సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. డాక్టర్ ప్రేమ్‌సింగ్ మంచితనాన్ని, ఆయన చేసిన వైద్యసేవలను కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి మూసీ వంతెనపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. మిర్యాలగూడ మున్సిపాల్టీపరిధిలోని ఈదులగూడెంకు చెందిన మచ్చారాము (31) హుజూర్‌నగర్‌లోని సాయిరాం మిల్లులో గుమస్తాగా పని చేస్తున్నాడు. పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా వాహనం అదుపు తప్పి వంతెన మీద ఫుట్‌పాత్‌ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. భార్య భవాని ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి 8 ఏళ్ల కుమార్తె బిందు,5 ఏళ్ల కుమారుడు వరుణ్‌లు ఉన్నారు.

## ఎక్సైజ్‌స్టేషన్‌లో మోటార్ వాహనాల వేలం

*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో సారా, నల్లబెల్లం తరలిస్తున్న 30 వాహనాలను సీజ్ చేయగా గురువారం జిల్లా ఎక్సైజ్ అధికారి కె.అనిత ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ బహిరంగ వేలంలో 30 మోటార్ వాహనాలకు గాను రూ.2,21,500లుగా నిర్ధయించగా, వేలంలో అధిక మొత్తంలో సభ్యులు పాల్గొనగా ఈ వాహనాలకు రూ.7,21,216లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వీటిలో రూ.1,10,016లు జిఎస్టీ రూపంలో పోగా రూ.6,11,200లు ఆదాయం వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐనాగార్జున్‌రెడ్డి, డిటిఎస్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకన్న, సతీష్‌రెడ్డి, దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర మరువలేనిది

### - తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్

*హుజూర్‌నగర్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రాంత అభివృద్ధిలో చంద్రబాబు చేసిన కృషి మరువలేనిదని తెలుగుదేశం పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. గురువారం చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా పట్టణంలోని టౌన్‌హాల్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్, సికింద్రాబాద్ మహానగరాలకు దీటుగా సైబరాబాద్ మహానగరాన్ని నిర్మించి హైద్రాబాద్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడన్నారు. హైటెక్ సిటి నిర్మించి అనేకమంది నిరుద్యోగులను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా తయారు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కరోనా విజృంభణ సమయంలో నాడు చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన జినోమ్ వ్యాలీ ద్వారా మందులు సరఫరా చేసిన విషయాన్ని తెలుగు ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఆయు రారోగ్యాలతో చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మీసాల సైదులు, గరిడేపల్లి మండల పార్టీ కన్వీనర్ కీసరి నాగయ్య ముదిరాజ్, పాలకీడు మండలపార్టీ కన్వీనర్ పొదిల అమరయ్య, తెలుగు యువత పార్లమెంట్ నాయకులు చల్లా వంశీ, చింతలపాలెం మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ మేకల రామారావుయాదవ్, వెంకటరెడ్డి, నరసింహారావు, నాగయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రతినిధుల సభను జయప్రదం చేయండి

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



ఈనెల 25న హుజూర్‌నగర్‌లో నిర్వహించే నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ప్రతినిధుల సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి కోరారు. గురువారం నేరేడుచర్లలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జెండా పండుగ సందర్భంగా ఈనెల 25న మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డులలో గులాబి జెండాలు ఎగురవేసి అత్యంతఉత్సాహంగా సంబరాలు జరపాలన్నారు. జెండా పండుగ అనంతరం హుజూర్‌నగర్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రతినిధుల సభకు బిఆర్ఎస్ ప్రతినిధులు తరలిరావాలని ప్రతినిధులసభకు హుజూర్ నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్‌దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయసమితి మండల కోఆర్డినేటర్ కొణతం సత్యనారాయణరెడ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, మాజీ మార్కెట్‌చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, పట్టణ యూత్ అధ్యక్షుడు పోకబత్తిని రాజేష్, లక్ష్మినారాయణ, కొమరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలి

*మేళ్ళచెరువు ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



స్థానిక మైహోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ప్రాంగణంలో గురువారం జరిగిన జాతీయ అగ్నిమాపక వారోత్సవాల ముగింపు అవగాహన సదస్సులో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమలో అన్ని విభాగాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా కాలనీలలోగల నివాస గృహాలలో గ్యాస్ సిలిండర్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలను శ్రద్ధగా పాటించి పరిశ్రమలో, కాలనీలో ఒక్క అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. అగ్నిప్రమాదాల నివారణ గురించి, జాగ్రత్తల గురించి నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో, స్లోగన్స్‌పోటీలలో, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన కార్మికులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు మాస్క్ డ్రిల్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జిఎం డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, సూర్య నారాయణ, లక్ష్మయ్య, అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కుటుంబాల సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

*హుజూర్‌నగర్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని ముస్లిం సోదరులకు ఉస్మానియా మసీదులో జనసేన పార్టీ నియోజకవర్గ కార్యనిర్వాహకులు సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్నముస్లిం సోదరులందరికీ జనసేన తరపున ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. శాంతియుతంగా, ప్రశాంతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్‌మియా, అందె శ్రీను, పిల్లుట్ల రమేష్, శ్రీకాంత్, రాంబాబు, మస్తాన్, జానీ, ముస్తాఫా, మహేష్, నరేష్, సాయిరాం, ముఫ్తీ మహ్మద్, అజీజ్‌పాషా, సైదామేస్త్రీ, బాజిఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## నిర్మించిన డబల్ బెడ్‌రూం ఇండ్లను నిరుపేదలకు కేటాయించాలి

*మేళ్ళచెరువు ఏప్రిల్ 20 ప్రభాతవార్త*




స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం మండల సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ధర్నా, సభ నిర్వహించారు. కందిబండలో, హేమ్లతండాలో నిర్మించిన డబల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని, రేషన్‌కార్డులు లేని వారికి వెంటనే రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరుతూ తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావుకువినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ మండల నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, రాష్ట్రమహిళ సమాఖ్య అధ్యక్షురాలు సృజన, కోటమ్మ, సారెడ్డి పాపిరెడ్డి, యలమంద, మల్లయ్య, శంకర్‌తోపాటు పలువురు నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 20:*
ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో అనుముల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 85 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈపథకం పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. అదే విధంగా ధరఖాస్తులు చేసుకునేటప్పుడు ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నాం అదే విధంగా ధరఖాస్తులు చేసుకునేటప్పుడు ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, దోరేపల్లి వెంకన్న, ఉర్లగొండ



వెంకట్య, ప్రసాద్‌నాయకన, వెంకటయ్య, రావుల సైదులు, సురభి రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మిశెట్టి అంజనేయులు, సైదాచారి, రమణమ్మ, ధర్మారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాములు, కిరణ్‌కుమార్, బిర్లకంటి శ్రీను, భానుప్రకాష్, రమేష్, సైదులు, జింకల ప్రసాద్, జానకిరాములు, మారయ్య, చేపల వెంకన్న, తహసీల్దార్ మంగా, మున్సిపాల్ కమీషనర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీంలు నిబద్ధతతో ఉపవాస దీక్ష: కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 20:*
రంజాన్ మాసంలో ముస్లీంలు నిబద్ధతతో ఉపవాస దీక్ష చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం కేజీఆర్ ట్రస్ట్ ఫౌండేషన్ ద్వారా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ అధ్యక్షతన రంజాన్ తోఫా పేద ముస్లీం మహిళలకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని ప్రతి ఒక్క ముస్లీం సోదరుడు సంప్రదాయబద్దంగా ఉపవాస దీక్షలో ఉంటారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ముస్లీంలకు ఇచ్చిన మాట తప్పిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, టౌన్ అధ్యక్షులు వుఎంపటి ఈనివాస్, పొదిల కృష్ణ, మజార్, పవన్‌యాదవ్, పాంపాటి శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, రంగారెడ్డి, నామని సుధాకర్,



బొంగరాల ఏసురాజు, హనుమంతరావు, శ్రీనివాసచారి, చింటూ నవీన్, కాంగ్రెస్ పార్టీ, యచింటూ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిరుమర్తి జన్మదిన వేడుకలు

## భారీగా తరలి వచ్చిన నాయకులు, అభిమానులు

*నార్కట్‌పల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*
నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం వేలాదిగా తరలివచ్చిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని అమ్మరబోలు రోడ్డు నుండి శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బాణా సంచా కాలుస్తూ, ఆనందోత్సాహాల నడుమ ర్యాలీ నిర్వహించి ఆయనకు జయజయధ్వానాలు పలికారు.అనంతరం ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి






ఆయనతో భారీ కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.తమ అభిమాననాయకునికి శుభాకాంక్షలు తెలుపుతూ మంత్రిని మరియు ఎమ్మెల్యేలను గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.చిరుమర్తి పుట్టినరోజును పురస్కరించుకుని నియోజకవర్గంలోని కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూరు, చిట్యాల, రామన్నపేట మండలాలనుండి కూడా భారీగా నాయకులు మరియు అభిమానులు బైక్ ర్యాలీతో తరలివచ్చి ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమాలలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు నార్కట్‌పల్లి మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ శాఖల బాధ్యులు కరుణాకర్ రెడ్డి, విష్ణుమూర్తి, శ్రీనివాస్, వెంకట్, మహేశ్,మేకల అరుణారాజిరెడ్డి, వాజిద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందించే సేవలే మనకు గుర్తింపు

*నార్కట్‌పల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*
ప్రజలకు మనము అందించే సేవలే మనకు గుర్తింపును లభించేలా చేస్తుందని, అదే విధంగా వారి హృదయాలలో చిరస్థాయిగా నిలబెడతాయని తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు.గురువారం నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, చిరుమర్తి



చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 20:*



పేద ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ భరోసాగా ఉందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రిపురారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 64 మంది లబ్దిదారులకు 26,30,500 రూపాయల విలువల గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, పిడిగం నాగయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, బొల్లం రవి, మెరుగు రామలింగయ్య, సురభి రాంబాబు, భైరెడ్డి సత్యనారాయణరెడ్డి, లచ్చయ్య, గుండెబోయిన వెంకన్న, మండల రవి, శ్రీనివాస్‌రెడ్డి, అల్లం శ్రీను, సైదయ్య, వెంకటరమణ, యుగేందర్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్, అన్నెబోయిన కొండలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 20:*



హాలియా మున్సిపాలిటీకి చెందిన డెంటల్ డాక్టర్ జలపాటి రాఘవేంద్ర తల్లి జయమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట రిక్కల మధుసూదన్‌రెడ్డి, పోషం రాజేఖర్‌రెడ్డి, తూటిపల్లి ధను, కాకునూరి శ్రీనివాస్‌గౌడ్, చలమల వెంకట్‌రెడ్డి, చిందే లక్ష్మణ్‌రావు తదితరులు ఉన్నారు.

# పేరాల యాదగిరికి రూ.30 వేల ఆర్థికసాయం

*నాగారం 20 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన కళాకారుడు పేరాల యాదగిరి ఇటీవల సిడి ఆవిష్కరణ యూట్యూబ్ ఛానల్ ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం గురువారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ఆయన రూ.30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడి పుట్టిన రోజు వేడుకలు

<u>*పెన్‌పహాడ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*</u>

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి 73వ పుట్టినరోజు వేడుకలను గురువారం మండల పార్టీ అధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అద్యక్షులు శెట్టిపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి రాయిరాల వంశీలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పరిపాలనలోనే తెలుగు రాష్ట్రాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడడం జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని అదేవిదంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీకి మంచి భవిషత్తు ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు, కార్యకర్తలకు నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయిరాల వంశీ, షేక్ అలీ సాబ్, ఇంజమూరు శ్రీనివాస్,



శెనగాని మల్లయ్య, కనకయ్య, ఉప్పల సోమయ్య, పుట్ట సైదులు, గోపయ్య, గోవింద్, వాస రామస్వామి, వాస జానయ్య, పెంటయ్య, హుస్సేన్, మామిడి రాఘవయ్య, మేడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వమత సామరస్యం రంజాన్ సందేశం

<u>*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 20 ప్రభాతవార్త*</u>

ఉపవాసాలతో భగవంతుణ్ణి ప్రార్ధించి, త్యాగాలకు, దానాలకు ప్రతీకగా ఉండి సర్వమత సామరస్యాన్ని అవలంబిచాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందజేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.బుధవారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో స్థానిక సర్పంచ్ నూకల శంకర్ నివాసంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని అందరికీ రంజాన్ నెల ఉపవాసాలకు మరియు రానున్న పండుగ శుభాకాంక్షలను తెలిపి మాట్లాడారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ ముండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, ఎస్.కె.షరీఫ్, రాచకొండ సాయి, మండల



కార్యవర్గం, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో చీరల పంపిణీ

<u>*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 20 ప్రభాతవార్త*</u>



తమ ప్రియతమ నాయకుని పుట్టినరోజు సందర్భంగా ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు నిస్వార్ధ సేవలందించాలని కోరుతూ ఆయన అభిమానులు చెర్వుగట్టు దేవస్థాన మాజి డైరెక్టర్ పసునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృధ్ధులకు చీరలు మరియు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.కారర్యక్రమంలో మండల ఆర్యవైశ్య నాయకులు చల్ల వాసుదేవ్, దోసపాటి ప్రసాద్, బండారు శ్రీనివాస్, దాచెపల్లి రవీందర్, రంగ శ్రీనివాస్, బండారు రమేశ్, దోసాపటి రఘు, పసునూరి రమేశ్, అశోక్, వెంకన్న, హరీష్, దేవరశెట్టి నారాయణ, భాశెట్టి శ్రీనివాస్, బండారు రాంబాబు, పసునూరి చంద్రశేఖర్, నల్గొండ రాంబాబు, రంగ లక్ష్మీ నారాయణ, రేపాల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టులో ప్రత్యేక పూజలు

<u>*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 20 ప్రభాతవార్త*</u>



మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.తన పుట్టినరోజును పురస్కరించుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకోడానికి ఆలయాన్ని దర్శించుకుని అభిషేకార్చనలు నిర్వహించానని ఆయన అన్నారు.ఆలయ ప్రధానార్చకులు మరియు అర్చక బృందం ఆయనకు స్వామి వారి వేదాశ్వీరచనములు, శేష వస్త్రాలు మరియు తీర్ధప్రసాదాలను అందజేశారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్గ బాలకృష్ణ, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, నాయకులు కమ్మంపాటి వెంకటయ్య, ప్రభాకర్ రెడ్డి, కోటి, పసునూరి శ్రీనివాసులు, కరుణాకర్ రెడ్డి, పుల్లెంల వెంకట్, నడింపల్లి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం

<u>*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 20 ప్రభాతవార్త*</u>

నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కృషి పట్టుదల, ప్రాసేవ పట్ల ఆయన అంకిత భావం నేటి యువనాయకులకు ఎంతో ప్రేరణాదాయకమని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రేణుకాఎల్లమ్మ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.జన హృదయ నేత చిరుమర్తి పట్ల తమ అభిమానాన్ని చాటుకుంటూ 100 మంది యువకులు రక్తదానం చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జడ్‌పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, పట్టణ శాఖ అధ్యక్షుడు నడింపల్లి నగేశ్,



దుబ్బాక శ్రీధర్,బండారు శ్రీనివాసులు, రాంబాబు, జనిగె నాగరాజు, బొబ్బిలి దేవేందర్, శ్రవణ్, జినుకల కార్తీక్, రమేశ్, శివశంకర్ తదితర యువ నాయకులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భగత్



<u>*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 20:*</u>

హాలియా మున్సిపాలిటీ 2వ వార్డులోని డాక్టర్ తన్నీరు హరీస్‌బాబు తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మె ల్యే నోముల భగత్ గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, హాలియా మున్సిపాలిటీ 2వ వార్డులోని డాక్టర్ తన్నీరు హరీస్‌బాబు తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మె ల్యే నోముల భగత్ గురువారం పాల్గొన్నారు. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, రావిల్ల చెన్నయ్య, తిరుమలగిరి మండల మహిళా అధ్యక్షరాలు జంగిలి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి- ఏసీడీపీవో సువర్ణ



<u>*తిరుమలగిరి సాగర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*</u>

బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థను అరికట్టాలని ఏసీడీపీవో సువర్ణ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అడ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు కల్పిస్తూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ నాగమణి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ కళావతి, శ్వేత, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.గ

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

<u>*తిరుమలగిరి 20 ప్రభాతవార్త*</u>



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు ఏ గ్రేడ్‌కు రూ.2060, బి గ్రేడ్‌కు రూ.2040 పొందాలన్నారు. రైతులు కేంద్రానికి ధాన్యం తీసుకవచ్చేటప్పుడు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ నిర్వాహకులకు అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రవీణ్, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ మూల అశోక్‌రెడ్డి, తహసీల్దార్ రమణరెడ్డి, ఏపిఎం సైదయ్య, సిసి విజయలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు పెంపు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఉపాధ్యాయ శిక్షణ కొరకు అభ్యర్థుల ఎంపిక కోసం నిర్వహించే ఎడ్‌సెట్ దరఖాస్తు గడువును ఎడ్‌సెట్ చైర్మన్ చొల్లేటి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 25 వరకు పొడిగిస్తున్నట్లు కన్వీనర్ ఆచార్య రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 24 లోగా సమర్పించవలసిందిగా తెలిపారు.డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకునూ అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## "దళిత రత్న " తో సత్కారం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండలం తొండల్‌వాయి గ్రామానికి చెందిన చింత లక్ష్మణ్ తన విశిష్ట సేవలకుగాను తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు అంబేద్కర్ ఉత్సవాల కమిటీ చైర్మన్ కొప్పుల ఈశ్వర్ మరియు మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షుడు సురేందర్ , రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్‌ల చేతుల మీదుగా " దళిత రత్న" అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతనను మరింతగా పెంచిందని దళిత ఉన్నతి కోసం ఇంకా కృషి చేస్తానని అన్నారు.లక్ష్మణ్‌కు అవార్డు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ పర్వదిన వేడుకల ఏర్పాట్లు పరిశీలన



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట పట్టణంలోని ఈద్గా దగ్గర రంజాన్ పర్వదిన వేడుకలను ఏర్పాట్లను యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమెందర్‌గౌడ్, వైస్ చైర్మన్ మేడబోయిన కాంటంరాజ్‌యాదవ్, కో.ఆప్షన్ సభ్యులు సయ్యద్‌బాబా, ముస్లిం మైనార్టీ నాయకులు జానిభాయ్, ఎస్కే జహంగీర్, అజ్గర్, ఎం.డీ.ఆతిఫ్, మున్సిపల్ ఏఈ నవీన్, వర్కిస్పెక్టర్ సాయి పరిశీలించారు.

## సీఆర్‌పీపై అవగాహన

మోటకొండూరు ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్టర్ విజయ్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. గుండె పోటు వచ్చి ఆగి పడిపోయిన వారికి సీఆర్‌పి వీలైనంత త్వరగా చేస్తే తిరిగి బ్రతికే ఛాన్స్ 50%-60% ఉంటుందని డాక్టర్ విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్, ఏఎస్ఐ దేవేందర్, లింగయ్య, సిబ్బంది ప్రభాకర్, సుదర్శన్, మధు, భవాని, దుర్గ, హెచ్‌ఈఓ ప్రవీణ్, ఆర్ఐ సునీల్, డిటి సురేష్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

సక్రమంగా లేదని అధికారులపై ఆగ్రహం



పెన్‌పహాడ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో మన నర్సరీని జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం ఆకస్మికంగా తనికీ చేశారు. నర్సరీ బెడ్లల్లో వేసిన గింజలు మొలకెత్తక పోవడంతో సంబంధించిన అధికారులపై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం ఎనిమిది నర్సరీ బేడ్లను క్షుణ్ణంగా పరిశీలించి బెడ్లలో చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా గింజలు పెట్టి మొక్కలు పెంచేటట్టు చూడాలని హరితహారం లక్ష్యాన్ని సాధించేందుకు బాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏపీఓ రవి, సర్పంచ్ బండి దనమ్మ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవవాలి - డిఎమ్‌ఎచ్‌వో కోటాచలం

గరిడేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా వైద్యాధికారి కోటాచలం కోరారు. మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో కార్య క్రమం తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్య క్రమం ద్వారా సామాన్యులకు ఎంతో మేలు జరగనుందన్నారు. ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేసి కంటివెలు గు కార్యక్రమానికి వచ్చేవిధంగా కృషి చేయాలని కోరారు. దీంతో పాటు వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో వడదెబ్బ తగులకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వడదెబ్బ తగులకుండ తగిన జాగ్రత్తలు తీసుకుంటు వారందరికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంతోష్‌కుమార్, గ్రామసర్పంచు మీసాల అపర్ణ, ఆరోగ్యసిబ్బంది ఏఎన్ఎమ్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు సాధించాలి

గరిడేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిరంతరం పనిచేసి ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యులై ప్రజాపోరాటాలు చేసి ప్రాణాలర్పించి అమరులైన వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మారోజు పిచ్చమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం జరిగిన సంస్మరన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వర్గీయ మారోజు పిచ్చమ్మ భర్త మారోజు సత్యనారాయణ సాయుధ పోరాటంలో మిలిటెంట్ కార్యకర్తగా నాయుకుడిగా అజ్ఞాతవాసం గడిపారని తెలిపారు. పిచ్చమ్మ భర్త అడుగుజాడల్లో నడుస్తు పార్టీకోసం కమ్యునిస్టు ఉద్యమంకోసం పనిచేశారని తెలిపారు. మారోజు పిచ్చమ్మ కుటుంబసభ్యులంతా నేటికి పార్టీ సభ్యులుగా ఉంటు పేదల సమస్యలపై పోరాటం చేస్తున్నారని తెలిపారు. పిచ్చమ్మ పెద్ద కుమారుడు జడ్జిగా పనిచేసి పదవివిరమణ పొంది నేటికి పేద ప్రజలకు లాయర్స్ అసోసియేషన్‌లో పనిచేస్తు న్యాయం అందిస్తున్నారని తెలిపారు. పిచ్చమ్మ కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకుని అందరు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ మాజి ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, న్యాయమూర్తులు గ్రంధి గోపాలకృష్ణమూర్తి, సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, త్రిపురం సుధాకర్‌రెడ్డి, బిళ్ల కనకయ్య, ఎడ్ల అంజన్‌రెడ్డి, తాళ్ల తిరపతయ్య, గన్నా లింగయ్య, ఆంజనేయులు, బాల్తు పుల్లమ్మ, అందె అజయ్, బాల్తు బిక్షం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

తిరుమలగిరి 20 ప్రభాతవార్త



రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లీం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏల్సోజు నరేష్ మాట్లాడుతూ మతాలకతీతంగా సోదరభావంతో అందరు కలిసిమెలిసి ఉండాలని ఒకరి మతాన్ని ఒకరు గౌరవించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మసీదు అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్, మండల మైనార్టీ చైర్మెన్ మహమ్మద్ హఫీజ్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, మున్సిపల్ కౌన్సిలర్ భాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు పేరాల వీరేష్, దండుగుల యాదగిరి, రాకేష్, మహమ్మద్ రఫీ, రషీద్, ఉపేందర్, కళ్యాణ్, యశ్వంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మెగా పల్లే ప్రకృతి వనాన్ని పరిశీలించి జడ్పి సిఈఓ

నాగారం 20 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న మెగా పల్లె ప్రకృతి వనంతో పాటు ఫణిగిరి, నాగారం, నాగారం బంగ్లా పల్లె ప్రకృతి వనాలను గురువారం జడ్పి సిఈఓ సురేష్ ఆకస్మికంగా విచ్చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మొక్కల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సకాలంలో మొక్కలకు నీళ్ల అందజేయాలని సూచించారు. పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శోభరాణి, ఏపిఓ రవి, ఈసి ముక్కంటి, టిఏ రామునరేష్, పంచాయతీ సెక్రటరీలు జిందగిరి, చంద్రశేఖర్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధశ్రమంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

నాగారం 20 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలను నాగారం మండల పరిధిలోని ఫణిగిరి అనాధశ్రమంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకారపు రమేష్ అనాధలకు అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలని ఆ దేవున్ని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల పార్టీ అధ్యక్షులు పులుసు శేఖర్, మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు సుదగాని పాండు, ప్రధాన కార్యదనర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

పెన్‌పహాడ్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని మసీదులో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం రంజాన్ కనుకగా అందజేసిన దుస్తులను పంపినీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా సమాజంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని అన్నారు. ముస్లిం సోదరులు ఆనందోత్సవాల మధ్య రంజాన్ వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగందర్, పీఎసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, రైతుబందు సమితి మండల అద్యక్షులు పొదిల నాగార్జున, మైనార్టీ సెల్ మండల అద్యక్షులు షేక్ మస్తాన్, నాయకులు దంతాల వెంకన్న, దాసరి శ్రీనివాస్, కట్ల నాగార్జున, ముస్లిం పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లప్ప నాయక్ తండా భూనిర్వాసితులను ఓదార్చిన బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం లప్పనాయక్ తండా గ్రామం బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపుకు గురైంది. ఈ సందర్భంగా వారికి రావాల్సిన డబ్బులు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోసం బస్వాపూర్ రిజర్వాయర్ కట్టపైన సుమారు 30 రోజుల నిరసన దీక్ష చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య సంఘీభావం తెలిపారు. వారి కన్నీటి పర్యంతమైన వారికి ధైర్యం చెప్పారు. మీకు రావాల్సిన డబ్బులు ప్యాకేజీ వచ్చేంతవరకు నేను కాంగ్రెస్ పార్టీ నుండి పోరాటం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ .. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపజేసి ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తర్వులిచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా అమలు చేయడం లేదని తండా వాసుల పరిస్థితి చూసి ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వాయర్ పనులు చేపట్టడంలో ఆఫీసర్లు చూపిస్తున్న చొరవ నిర్వాసితులకు ఇచ్చిన



హామీలు నెరవేర్చడంలో చూపించడం లేదన్నారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న విధంగా దాతరుపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 294లో ఇళ్ల స్థలాలు కేటాయించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఒక్కో ఫ్యామిలీకి రూ.7.61 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# కేసిఆర్‌కు, సునీతకు చిత్తశుద్ధి ఉంటే ఆటో కార్మికులను కొండపైకి అనుమతించాలి

## -హాత్ సే హాత్ యాత్రలో ఆటో కార్మికులకు సంఘీభావం తెలిపిన బీర్ల అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రశాంత్‌నగర్, గణేష్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ జోడో యాత్ర కొనసాగింది. సాయంత్రం యాదవ నగర్‌లో ఈ యాత్రకు చేరింది. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ప్రజల వద్దకు వెళ్తూ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకుని వారికి అండగా ఉంటామని తెలిపారు. యాదగిరిగుట్టలో 390 రోజుల నుండిదీక్ష చేపడుతున్న ఆటో కార్మికుల వద్దకు వెళ్ళి వారికి సంఘీభావం తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, సీఎం కేసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆటో కార్మికులను కొండపైకి అనుమతించాలని దీక్షలు కూర్చొని డిమాండ్ చేశారు. దీనితో పాటు యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా రోడ్ల వెడల్పు చేయడంతో లోటస్ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న కాలనీలు పూర్తిగా దయనీయంగా మారాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వస్తే ఈ కాలనీ వాసులకు సరైన మార్గాన్ని చూపిస్తామని తెలిపారు. ఈ హాత్ సే హాత్ జోడో యాత్రలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు గొప్పవరం కళ్యాణ లక్ష్మి

*గుండాల ప్రభాతవార్త:*

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం లాంటిదని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ అన్నారు. గురువారం ఆమె మండలంలోని సుద్దాల, వెల్మజాల, మరిపడిగ తదితర గ్రామాల్లో కళ్యాణలక్ష్మి పథకం కింద పలువురి లబ్దిదారులకు మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, మాజీ జడ్పి వైస్ చైర్మన్ గడ్డమీద పాండరి, మాజీ ఎంపీపీ సింగి వేణుగోపాల్, సర్పంచ్ గూడ ఉపేంద్ర రవి, సంఘీ బాలకృష్ణ, నాయకులు కొలుకొండ రాములు, సింగారం ఉప్పలయ్య, దుడుక ఉప్పలయ్య, కొండబోయిన చెంద్రయ్య, మోగులాల్, వైరాఘవులు, గడ్డమీద మహోదయ, గూడ మధుసూదన్, కొమ్మగల్ల దయాకర్, పాయిలి శ్రీనివాస్, ఏలేకృష్ణ, అనంతుల చంద్రశేఖర్, తోటకూర శ్రీనివాస్, కొండబోయిన సోమన్న, యమగాని



కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేను బ్రతికే ఉన్నాను...

## -చనిపోయినట్లు చిత్రీకరించిన వారిపై చర్యలకు పోలీస్ స్టేషన్‌లో చంద్రయ్య ఫిర్యాదు

*రాజాపేట ప్రభాతవార్త:*

తాను బతికుండగానే చనిపోయినట్లు మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించడమే కాకుండా తన పేరున ఉన్న 18 గుంటల భూమిని కాజేసేందుకు తన చల్లూరు గ్రామస్తులు అధికారులతో కుట్రలు పన్నుతున్నారని, వారిపై కఠినమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని రైతు దిడిగ చంద్రయ్య గురువారం రాజాపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తాను 7.04.1985లో చనిపోయినట్లు రెవెన్యూ అధికారుల వద్ద తప్పుడు నివేదికలు సమర్పించి 220 సర్వే నెంబర్‌లోని తన పేరున ఉన్న 18 గుంటల భూమిని సోదరుని మనమడు కృష్ణయ్య పౌతి అమలు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాడని, అందుకు వార్డు సభ్యులు గుంటి కరుణాకర్, గంగు తిరుపతిరెడ్డిలు సహకరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా ఈ విషయం జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించడంతో చల్లూరు గ్రామంలో తీవ్ర చర్చ నెలకొంది. అక్రమ ఇసుక దందాతో పాటు బతికున్న





వారిని చనిపోయినట్లుగా చిత్రీకరిస్తూ భూములను కాజేస్తున్నారని ఈ విషయంపై ప్రజాసేవా సమితితోపాటు ఇతర యువత అండగా ఉంటుందని చంద్రయ్యకు న్యాయం జరిగే వరకూ తప్పు చేసినవారికి శిక్ష పడే వరకు మద్దతిస్తామని అన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాజాపేటలో అన్నదానం

*రాజాపేట ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద గురువారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యే పూజలు చేసిన అనంతరం పెద్దలను స్మరిస్తూ అన్నదానం ప్రారంభించారు. నంగునూరు రాజు, బెజుగం రాజేశ్వర్, బెజుగం నాగభూషణం, నంగునూరు రాజేశ్వర్, బుడుమ సత్యనారాయణ, సంతోష్, శేఖర్, శ్రీనివాసులు, మెలుగు సోమలింగం, గంగిశెట్టి శివశంకర్, పొద్దుటూరి మహేష్, పులిగిల్ల శ్రీనివాసులు, ఇమ్మడి నరసింహులు, బెజుగం సత్యనారాయణ తదితరులున్నారు. పాల్గొన్నావారు అన్నదానం పట్ల సంతృప్తి వ్యక్తం చేసి దాతలు నిర్వాహకులను అభినందించారు.

# నిద్రిస్తున్న మహిళ మెడలో నుండి పుస్తెల తాడు అపహరణ

*వలిగొండ ప్రభాతవార్త:*

నిద్రిస్తున్న మహిళ మెడలో నుండి పుస్తెల తాడు అపహరణకు గురైన సంఘటన గురువారం తెల్లవారు జామున మండలంలోని చిత్తాపురం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలు కొత్త అఖిల బుధవారం రాత్రి తన కుటుంబసభ్యులతో కలిసి డాబాపై పడుకోగా నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మెడ పైకి ఎక్కి తన మెడలోని పుస్తెల తాడు గుంజుతుండగా మెలుకువచ్చి పుస్తెల తాడును గట్టిగా పట్టుకోగా ఆమె చేతిలో పుస్తెలు కొంచెం త్రాడు ఉంది. మిగిలిన తాడును అపహరించుకొని పారిపోయాడని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ తమ సిబ్బందితోట సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మెట్ల దారి ప్రక్కనుండి ఘాట్టు రోడ్డు నిర్మించాలి

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని మత్యగిరి లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానానికి ఆరూర్ వైపు మెట్లదారి ప్రక్కనుండి ఘాట్టు రోడ్డు నిర్మించాలని, గుట్ట కింద కాలనీ వాసులు గురువారం హైదరాబాద్‌లోని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డికి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతూ.. వెంకటాపురం నుండి దాత సురేందర్‌రెడ్డి నిర్మించారు. వేదశ్రీ వెంచర్ దేవలప్ గురించి 2వ సీసీ రోడ్డు నిర్మించారు. గత 40 సంత్సరాల నుండి దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాము. వాహనాలు రాకపోవడంతో కిరాకీ లేప అవస్థల పడుతున్నామని, దేవాలయానికి మెట్లదారి నుండి రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి స్వామి, ఆవుల సత్యనారాయణ, జహిలాపురం నర్సింహ, కోళ్ల సోముల, సుంకి అజిత్, సల బద్రి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ఎవరి పాత్ర ఎంతో చర్చకు సిద్ధమా: పల్లె సంతోష్‌గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని బిజెపి నాయకులు చెప్పడం వారి యొక్క తెలివి తక్కువ తనానికి నిదర్శనం అని రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలోని అంగడి బజార్ కోసం రూ.25లక్షలను శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిల ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేసిన నెలరోజుల లోపల రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా చేసుకోవడం జరిగిందని, కానీ గ్రామంలోని బిజెపీ నాయకులు ఎంజిఎన్ఆర్ఈజీఎస్ క్రింద మంజూరైన నిధులు కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు హక్కుగా రావాల్సిన నిధులకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం మీద కక్ష గట్టి నిధుల్లో కోత విధించడం జరిగిందని, గ్రామీణ ఉపాధి హామీని పథకాన్ని నిర్వీర్యం చేసే జీవోలను కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని సంతోష్ వివరించారు. రానున్న రోజుల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా తొలగించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉన్నదని విమర్శించారు. బిజెపి నాయకులు ఇలాంటి పనికిరాని ఆరోపణలు చేయడం మానుకొని నిధుల విషయంలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. బిజెపి నాయకులు దయచేసి మన రఘునాధపురం గ్రామానికి మరో రూ.2కోట్లు సిసి రోడ్లు, రూ.కోటి డ్రైనేజ్ నిర్మాణం కోసం నిధులు అవసర ఉన్నాయని వాటిని మంజూరు చేయించి నిర్మాణం చేపడితే తాము కూడా పాలాభిషేకంలో పాలుపంచుకుంటామని విజ్ఞప్తి చేశారు. రఘునాధపురం గ్రామ అభివృద్ధిలో ఎవరి పాత్ర ఎంతో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. గ్రామ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్‌కుమార్, మండల యువజన కోశాధికారి కటకం స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండం రాజు, పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేష్, గుర్రం సిద్దరాములు, మాజీ సర్పంచ్ నరేందర్, భోగరాజు, కటకం చిన్న వెంకటేష్, బొడ్డుల వెంకటేష్, డీలర్ పోచయ్య, బత్తెం బాలరాజు, పుట్టబత్తిని మల్లికార్జున్, గ్రామ శాఖ జనరల్ సెక్రటరీ బత్తెము కనకరాజు, మండల టిఆర్ఎస్వి కార్యదర్శి మిట్ట కార్తీక్ గౌడ్, వార్డు మెంబర్లు పులి మనమ్మ, కలకుంట్ల కరుణాకర్, బత్తెము బాలమణి, సిద్ధిరాములు, బత్తెము అన్నపూర్ణ, కనకరాజు, నాయకులు ఆడెపు బాబు, కటకం వృద్వి రాజు, వెంగల్ రాజు, బొట్టు భాను, కొన్నే బాబు, మాచిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దల జ్ఞాపకార్థం రఘునాధపురంలో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం భవనం వద్ద అమావాస్య అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బిజ్జల గౌరయ్య సిద్ధమ్మ, బిజ్జల శేషయ్యల జ్ఞాపకార్థం వారి కుమారులు నాగరాజు పద్మ, శ్యాంసుందర్ సుకన్య, వీరేశం భారతి, అమర్‌నాథ్ అనుపమ దాతలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దల ఆశీర్వాదం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం తరపున అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐవిఎఫ్ ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నదానం మహాదానం అని అమావాస్య రోజున అన్నదానం నిర్వహిస్తే పిత్రు దేవతలకు శాంతి కలుగుతుందని, అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని, ప్రతి ఒక్కరూ సేవానిరతి కలిగి ఉండాలని, రఘునాధపురం ఆర్యవైశ్య సంఘం సమాజ సేవలో ముందు వరుసలో ఉంటుందని కితాబిచ్చారు. అమావాస్య అన్నదానం దాతలు అభినందనీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం, రఘునాధపురం పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు గందె శంకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. అన్నదాత కుటుంబాలకు నిర్వాహకులు శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



# లబ్ధిదారులకు అవగాహన సదస్సు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయి పల్లి గ్రామంలోని రైతు వేదిక నందు రెండవ విడత గొర్రెల పంపిణీ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, పశు వైద్యాధికారి శ్రీనివాసరావు, ఏఈఓ జెసి, దత్తాయి పల్లి, వేల్పుపల్లి, ఇబ్రహీంపురం గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక రికార్డులను తనిఖీ చేసిన డిప్యూటీ జెడ్పి సీఈఓ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ 2020-21, 2021-22 సంవత్సర వార్షిక రికార్డులను డిప్యూటీ జడ్పి సీఈఓ శ్రీనివాసరావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానే ఉమాదేవి, జిల్లా ప్రజా పరిషత్ పర్యవేక్షకులు రమేష్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఇన్నారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం బద్దుతండ గ్రామపంచాయితీలో గురువారం కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరమనే అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ సురేష్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ కొమ్మిరిశెట్టి నర్సింలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్, పన్నా ప్రముఖ్ కమిటీల ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి శక్తి కేంద్రం పరిధిలోని బూత్ మెంబర్ 52 శ్రీనివాసపురం గ్రామంలో స్వశక్తికరన్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా బూత్, పన్నాలను గురువారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ, వాసాలమర్రి శక్తి కేంద్రం అల్పకాలిక విస్తారక్ ఏడుముల్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు బర్ల లచ్చయ్య, బూత్ అధ్యక్షుడు కొండా నరేష్, కొండ పాండు, కొండా దామోదర్, బిక్షపతి, గణేష్, మహేష్, రఘు, ప్రభు, లక్ష్మీనారాయణ, ప్రసాద్, రవి, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ మొదటి సెమిస్టర్‌లో ప్రగతి కళాశాల విద్యార్థుల ప్రతిభ

వలిగొండ ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో స్థానిక ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించడం జరిగింది. కళాశాలకు చెందిన ఎండి.ఆసియా బిజెడ్‌సి 10/10 జీపీఏ మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. బి.అంజలి 9.2, ఎస్.ధరణి 9.2, కే.మౌనిక 9.0, జీ.సౌజన్య 9.0, ఎండీ.సానం 8.5, ఎండి.సమరిన్ 8.4, వి.దుర్గాభవాని 8.3 జీపీఎ సాధించగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పబ్బు వెంకటరమణ, కళాశాల చైర్మన్ దామోదర్‌రెడ్డి, దనుంజయ్య, గిరిబాబు, శ్రీశైలం, వెంకటేశం, అధ్యాపక బృందం గోపి, దయాకర్‌రెడ్డి, స్వాతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు నాగమ్మ ఇటీవల మృతి చెందగా గురువారం స్థానిక సర్పంచ్ కొమిరెల్లి సరిత సంజీవరెడ్డి 1 కింటా బియ్యం, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సహకారంతో రూ.5వేలను మృతురాలి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు దంతూరి నరేష్, యాదయ్య, అప్పిడి వెంకటిరెడ్డి, రాపోలు బిక్షపతి, కృష్ణయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# భాస్వరపు జీవన ఎరువులతో అధిక దిగుబడులు: ఏవో



తుర్కపల్లి ప్రభాతవార్త:

భాస్వరపు జీవన ఎరువులతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో పంట నమోదు పర్యవేక్షణలో భాసరపు జీవన ఎరువులుగా వాడిన దుడుక శ్రీరాములు రైతు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భాస్వరాన్ని కలిగించే జీవన ఎరువులను పంట పొలాల్లో వాడినప్పుడు భూమిలో నిరుపయోగంగా ఉన్న భాస్వరం లభ్యమవుతుందని తెలిపారు. జీవన ఎరువులు అన్ని పంటల్లో వాడవచ్చునని తెలిపారు. ఎరువులు వాడి సుమారు మూడు నుండి ఐదు క్వింటాల వడ్లను ఒక ఎకరానికి అధికంగా దిగుబడి పొందవచ్చునని తెలిపారు. వచ్చే వర్షాకాలంలో ఈ భాస్వరపు జీవన ఎరువులు అందరూ రైతులు వాడే అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, వార్డు సభ్యులు పలుగుల రజనికుమార్, మెరుగు సతీష్, ఏఈఓ ఉమారాణి, వీఆర్ఏలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ముస్లీంల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

*మిర్యాలగూడ క్రైం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

అన్ని రంగాల్లో ముస్లీంలు అభివృద్ధి చెందేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే తనయుడు, ఎన్‌బిఆర్‌పౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మగ్ధూంపాషా, జిల్లా నాయకులు మదర్‌బాబాలతో కలిసి రంజాన్ తోపాలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముస్లీంల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని, మసీదులో పనిచేసే మౌజం, ఇమామ్‌లకు గౌరవ వేతనం అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఎమ్మెల్యే భాస్కర్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ముఖ్యంగా ముస్లీంల సంక్షేమానికి దోహదపడుతున్నట్లు తెలిపారు. ఖబరాస్తాన్‌కు 7 ఎకరాలు ఇప్పించి పాత ఖబరుస్తానుకు పహారిగోడ నిర్మాణానికి కృషి చేశారన్నారు. 3 నెలలో షాదిఖానా ఏర్పాటు చేస్తానని హామినిచ్చారు. పలు లిఫ్ట్ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి చేసినట్లు



తెలిపారు. పేద ముస్లింలకు 7500 రంజాన్ తోఫఅందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఇలియాస్, జావిద్, సలీం, బిఆర్‌ఎస్ నాయకులు ఎండి ఖాదర్, ఫహిమోద్దీన్, మాజీద్, ఖాజామోహినోద్దీన్, ఎస్‌కె జాని, రహమాన్‌ఖాన్, ఎండి హబీబ్‌లతో పాటు పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లున్నారు.

# సిపిఐ జీపుయాత్రను విజయవంతం చేయాలి: వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*




ఈనెల 25 నుండి సిపిఐ అధ్వర్యంలో జిల్లా సమగ్రాభివృద్ధికై ప్రజాచైతన్య జీపుయాత్ర ప్రారంభిస్తున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో యాత్ర కరపత్రాలు అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కృష్ణజలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్‌చేశారు. బిజెపి వైఫల్యాలను ఎండగడుతూ జిల్లా నలుమూలల నుండి పాదయాత్రలు, ద్విచక్రవాహనాల ర్యాలీలు, జీపు యాత్రలు చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్, లింగానాయక్, వెంకన్న, యాదగిరి, సోమయ్య, బుచ్చయ్య, అచ్చాలు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు ఎవరి బిక్షకాదు: బిఎల్‌అర్

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

ప్రజాభాగ్య స్వామ్యంతో ప్రజల చేత ఎన్నుకోవబడిన ప్రజా ప్రభుత్వంలో పాలకులు ఎవరున్న వారు చెల్లించిన పన్నులతో వారి సంక్షేమ, అభివృద్ధి కొరకు అయా ప్రభుత్వాలు పనిచేయాలని, అవి ఎవరికి బిక్షకాదని ప్రముఖ సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ అధ్వర్యంలో చేపట్టిన హాత్‌సే హాత్ జోడోయాత్రలో భాగంగా గురువారం 13వ రోజు మండలంలోని కొత్తపేట, కొత్తపేటతండా, లక్ష్మిపురం, రుద్రారం, కొత్తగూడెంలో నిర్వహించిన పాదయాత్రలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభలకు హాజరై పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందించమంటూ అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రజలు చెల్లించిన పన్నులతో వారికి అవసరమైన సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించాల్సిన భాధ్యత ప్రభుత్వాన్నిదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఅర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి అన్ని హామీలను విస్మరిం,అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. గంట వర్గాల సంక్షేమ కొరకు పాటుపడే ఇందరిమ్మ రాజ్యస్థాపనకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు కంకణబద్దులైన పని చేయాలన్నారు.



పాదయాత్రకు అన్ని గ్రామాల నుండి ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి మంగళహారతులతో స్వాగతం పలికి, మీ వెంట మేమంటూ భరోసా ఇచ్చారు. కొత్తగూడెంలో రాత్రి బసలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పలు సమస్యలను అయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు అవుల రజితదేవేందర్‌రెడ్డి, కడియం ఇజ్రాయిల్, సర్పంచులు పాతకోటి మంగమ్మసైదులు, బొడ్డు మల్లయ్యయాదవ్, బక్కారెడ్డి, పితాంబరెడ్డి, నెహ్రు, భూక్య శ్రీను, బాలసైదులు, మట్టపల్లి సైదులు, ఉపసర్పంచ్ పాతకోటి శ్రావణి, శ్రీను, నాయకులు మట్టపల్లి శ్రీను, తిప్పన వెంకట్‌రెడ్డి, బొడ్డు నరేష్‌యాదవ్, పిచ్చయ్య, మైనంపాటి బుషిశ్వర్‌రెడ్డి, వెంకన్నయాదవ్, బిఎల్‌అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్య బాధితులకు అర్థిక భరోసా..సిఎంఅర్ పథకం

*త్రిపురారం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



ప్రమాదాలు, జబ్బుల బారిన పడిన అభాగ్య బాధితులకు అర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 31 మంది బాధితులకు 8,91,000విలువ గల సిఎంఅర్‌ఎఫ్ చెక్కులను బాధితులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్‌చైర్మన్ ఇరిగిపెద్దులు ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి పిఎసిఎస్ వైస్‌చైర్మన్ గుండెబోయిన వెంకన్న, ఎఎంసి డైరెక్టర్ ధైద రవి, జంగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తరగతులు నిర్వహిస్తున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి

*దేవరకొండ,20ఎప్రిల్, ప్రభాతవార్త:*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధదంగా ఇంటర్మిడియట్ పూర్తిచేసిన విద్యార్థులకు వేసవిలో రెండవ సంవత్సరం తరగుతులను నిర్వహిస్తున్న నారాయణ, త్రివిద్య జూనియర్ కళాలల గుర్తింపు రద్దు చేయాలని యుఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవరకొండ పట్టణంలో గురువారం జరిగిన మండల అధ్యక్షుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మిడియట్ పరీక్షలు అయిపోయిన వెంటనే రెండవ సంవత్సరం తరగుతులను ప్రారంభించి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని , ఇది సరైందికాదని అన్నారు. ర్యాంకులకోసం, కళాశాల పేరుకోసం విద్యార్థులను ఇబ్బందులకుగురి



చేస్తున్నారని, దీంతో మానసికవేధన గరైన విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అలాంటి కళాశాలలపై విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, గుర్తింపు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యకమ్రంలో డిండి మండల అధ్యక్షులు మహ్మద్ మైమూద్, పిఏపల్లి మండల అధ్యక్షులు రమావత్ జగన్‌నాయక్, సౌబాన్, తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



*దేవరకొండ,20ఎప్రిల్, ప్రభాతవార్త:*

దేవరకొండ పట్టణ అధ్యక్షులు నీల సుమన్ ఆధ్వర్యంలో గురువారం టిడిపి మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంణి చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోతి అమరేందర్‌రెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, టిఎన్‌ఎస్‌ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు జర్పుల జగన్ నాయక్, నేనావత్ మోతీలాల్ నాయక్, గంటా మహేందర్, సీతారాం నాయక్, తిరుపతి, వినోద్‌నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసదస్సును విజయవంతం చేయండి

*చండూరు,20ఎప్రిల్, ప్రభాతవార్త:*

ట్రస్మా ఆధ్వర్యంలో ఈ నెల 26న నల్లగొండలోని హోటల్ మనోమనోరమలో నిర్వహించే విద్యాసదస్సు, సేవారత్న అవార్డు ప్రధానోత్సవాన్ని జయప్రదం చేయాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక గాంధీజి విద్యాసంస్థలలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీతీయ నాయకులు జయంతి ఉత్సవాలలలో భాగంగా విద్యాసదస్సు, భారత రాజ్యాంగ పుస్తకాల పంపిణి, క్యాలెండర్ ఆవిష్కరణ, ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక , సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లా మంత్రి, ఎమ్మెల్యే, విద్యాశాఖఅధికారితో పాటు ఇతర ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల వ్యవహర్తలు , ఉపాధ్యాయులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జివి రావు, కోశాధికారి మట్ట చెన్నయ్యగౌడ్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు ఎండి అజీజ్, గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, పొట్లపల్లి గిరిధర్‌గౌడ్, శిరంశెట్టి శ్రీధర్ బాబు, చండూరు మండల అధ్యక్షులు



గొట్టిపర్తి చంద్రశేఖర్, ముక్కామల నరసింహ, తిరుమల్‌రెడ్డి, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి సీఎం కెసిఆర్ కృషి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఏఆర్ఏఆర్ ఫంక్షన్ హాల్‌లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు గఫూర్‌ఖాన్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మతసామరస్యానికి ప్రతీక అన్నారు. మైనార్టీ పిల్లల కోసం అద్భుతమైన రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం నిర్మించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర



ప్రభుత్వం నిరుపేద ముస్లిం యువతుల పెండ్లి కోసం షాదీముబారక్ పథకం కింద ఆర్థిక సాయం అందించడంతో పాటు మైనార్టీస్ ఓవర్సీస్ పథకం ద్వారా ముస్లిం యువత విదేశాలోల విద్యనభ్యసించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉపకార వేతనాలను మంజూరు చేస్తుందన్నారు. మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం కారణంగా అనేక మంది మైనార్టీ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిపథంలో దూసుకెళ్తుందని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర ్మన్ పైడిమర్రి సత్యబాబు, బిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, గంట సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీం, కోఆప్షన్ సభ్యులు అనంతారవు బ్రహ్మం, సాధిక్‌ఖాన్, అఫ్జల్, మజహర్, ముస్ల ిం మత పెద్దలు మౌలానా, యూసుఫ్, బిఆర్ఎస్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

*కోదాడ రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను గురువారం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడని, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి తప్ప, ప్రస్తుత పాలకులు అభివృద్ధిని



మర్చిపోయారన్నారు. ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, పిట్టల శోభన్‌బాబు, కొండా సోమయ్య, చాపల శ్రీను, ఉన్నం హనుమంతరావు, కొల్లు గణేష్, బూరుగడ్డ థామస్, వెంకటనర్స య్య, రేవంత్‌రెడ్డి, కొల్లు సత్యనారాయణ, సోమపంగు సహదేవ్, వాంకుడోతు చంద్రశేఖర్, ముంద్రా రవి, నాగరాజు, గుండు వీరబాబు, యర్రా నర్స య్య, సజ్జా రామ్మోహన్‌రావు, గుంటుపల్లి శ్రీను, జనార్ధన్‌రెడ్డి, రామినేని నర్సి ంహారావు, ముత్తవరపు కోటేశ్వరరావు, హనుమంతరావు, గ్యాస్ శ్రీను, దుర్గారావు, కొల్లు భాస్కర్, చల్లా బాబు, మధు, కోపూరి నర్సి ంహారావు, కనగాల రవి, సుబ్బారావు, బండారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన డిఎస్పీ



*కోదాడ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

జాతీయ స్థాయిలో జరిగిన ఐఎన్‌టిఎస్‌వో పరీక్షలలో కోదాడ శ్రీ చైతన్య స్కూల్ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థి అక్షయ్‌రెడ్డి అత్యుత్తమ ప్రతిభను కనబర్చి గ్రాండ్ ప్రైజ్ ల్యాప్‌టాప్‌ను సాధించాడు. అదే విధంగా కేశవ్, షేక్ సైఫా, షేక్ అజ్మీర్‌లు మొదటి బహుమతి సాధించిన ట్యాబ్‌లను గెలుపొందారు. గెలుపొందిన బహుమతులను గురువారం డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్ననాటి నుండి వ్యాయామాలు, యోగా క్లాసులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆంజనేయులు, డాక్టర్ ప్రమీల శ్రీపతిరెడ్డి, డాక్టర్ సందీప్‌రెడ్డి, విద్యా సంస్థల ఏజీఎం మురళీకృష్ణ, ఆర్ఐ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ గోపాలస్వామి, శేషుబాబు, వీరారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోదాడ మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తా

*కోదాడ రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

కోదాడ మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం స్థాని క మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాల్లో సురక్షిత తాగు నీటిని అందించడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. వేసవి కాలంలో ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని ఆయన కోరారు. యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని చోట త ్వరగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె పగతి కార్యక్రమంలో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నా యన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత పల్లెలన్నీ క్రమక్రమంగా ప్రగతి పథంలో పయనిస్తున్నాయన్నారు. గ్రామాల్లో గుణాత్మక మార్పు కోసం సీఎం కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో అధికారులు తిరిగి సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆయన కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. విధి నిర్వహణలో



అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితా రాధారెడ్డి, వైస్ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, ఆయా శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*అనంతగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

ఈ నెల 21న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ తెలిపారు.

సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. గత మూడు నెలల కాలంలో మండలంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి సమావేశంలో చర్చించి పలు తీర్మానాలు ఆమోదించనున ్నట్లు తెలిపారు.

## ముస్లింలకు దుస్తుల పంపిణీ



*నడిగూడెం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక మదీనా మసీదులో గురువారం ముస్లింలకు మజీద్ కమిటీ సభ్యులు దుస్తులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతి సంవత్స రం రంజాన్ పర్వదినం రోజున దుస్తులను పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. మైనార్టీల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎస్‌కె ఖలీల్ అహ్మద్, మజీద్ కమిటీ సదర్ లతీఫ్‌బాబు, కార్యదర్శి జానిమియా, ఇబ్రహీం, ఖలీలోద్దీన్, జానిమియా, బుడే, ఆరిఫ్, ఎస్‌కె జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష

*నడిగూడెం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

2023-24 విద్యా స ంవత్స రానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 23న నడిగూడెం గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. 480 మంది విద్యార్థులను కేటాయించినట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా హాల్‌టిక్కెట్లు తీసుకుని పరీక్షకు హాజరు కావాలన్నారు.

## ఉపాధి కూలీల వేతనాలు పెంచాలి

*నడిగూడెం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల వేతనాలను పెంచాలని మండల సీపీఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చాకిరాల గ్రామంలో గురువారం ఉపాధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. రోజుకు రూ. 600 వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథక అమలుకు బడ్జెట్ తగ్గించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూలీలు కళింగరావు, ముత్యాలు, లక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ ఆధ్వర్యంలో అన్నదానం

*కోదాడ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*



బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక బాపూజి శాఖ గ్రంథాలయంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని గురువారం ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లుట్ల శ్రీనివాస్ నిర్వహిస్తున్న కార్యక్రమం డబ్బులతో చేయగలిగేది కాదని గొప్ప హృదయం ఉండాలన్నారు. క్రమం తప్పకుండా సమయానికి చక్కటి భోజనం ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది సురేష్, మంజుల, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

*కోదాడ టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించిన మహోన్నత వ్యక్తి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భయ్యా నారాయణ, సాతులూరి గురవయ్య, కొల్లు నర్స య్య, జనపనేని కృష్ణారావు, గౌని శ్రీనివాస్‌గౌడ్, సైదిరెడ్డి, వట్టికూటి సైదులు, జనార్ధన్‌రెడ్డి, పిచ్చయ్య, వనపర్తి నాగేశ్వరరావు, ప్రదీప్, ఉపేందర్, ఉల్లెందుల శ్రీను, డాక్టర్ శంకర్, శ్రీమన్నారాయణ, మైకు నాగులు, సుల్తాని అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు పూర్తి సహకారం అందిస్తాం

## కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి - మంత్రి జగదశ్వర్ రెడ్డి

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 20 ప్రభాతవార్త*

జాతీయ రహదారిపై ఉండి నిత్యం వ్యాపారకలాపాలకు నెలవై ఉండడంతోపాటు, ఆంధ్రా తెలంగాణకు మధ్య వారధిగా ఉన్న నార్కట్‌పల్లి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చి దిద్దేందుకు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు జగదీశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణ కేంద్రంలోని రహదారి విస్తరణ పనులకు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మేకల గొర్రెల డెవలప్‌మెంట్ కార్పొరేనషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్,జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డిలతో కలిసి శ ంకుస్థాపన చేసి మాట్లాడారు.16 కోట్ల రూపాయల నిధులతో మునుగోడు రోడ్డు నుండి కామినేని రోడ్డు వరకు డబల్ రోడ్డుతో పాటు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే చిరుమర్తి పర్యవేక్షణలో పూర్తి చేస్తామని అన్నారు.పట్టణ ప్రజలు సహకరించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన ప్రజలను కోరారు.రోడ్డు విస్తరణ పనులతో నార్కట్‌పల్లి పట్టణ రూపురేఖలు పూర్తిగా మారనున్నట్లు ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఉదయసముద్రం ప్రాజెక్టు పనులను త్వలో పూర్తి చేసి సాగు నీరందించేందకు కృషి చేస్తున్నట్లు తెలి ్రపారు.నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ ప్రజల మనిషిగా మన్నలను పొందుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వంటి కష్టపడి పని చేసే నాయకులకు పార్టీలో గుర్తింపు తప్పకుండా ఉంటుందని అన్నారు.ప్రజలకు కావలసిన వసతులకు పాటుపడే వారిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తారని అన్నారు.బంగారు తెలంగాణ సాధనకు ప్రజలకు ఎల్లవేళలా కేసీఆర్‌ను అండగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో చెర్వుగట్టు ఆలయ మాజి చైర్మన్ మేకల అరుణారాజిరెడ్డి,గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు దుబ్బాక పావని శ్రీధర్, మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, శిరబోయిన సావిత్రి కుమారస్వామి, చిరుమర్తి యాదయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి,కమలమ్మ మోహన్ రెడ్డి,నాయకులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, దోసాపటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాస్, కర్నాటి ఉపేందర్, రామన్నపేట మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, కన్నెబోయిన సైదులు, మేక వెంకట్ రెడ్డి, ఎండి.అజీజ్, బోయపల్లి శ్రీను, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామప్రజలు పాల్గొన్నారు.



# వలస కార్మికులపై ఇటుక ఫ్యాకరీ యజమాని జులుం

**-పనిభారం తట్టుకోలేక వెళ్ళిపోతున్న వారిని తీసుకుని వచ్చి విచక్షణరహితంగా కొట్టిన వైనం**

**-గాయపడిన వారిలో ఒక మహిళ గర్భవతి అవ్వడం గమనార్హం**

**-కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసు,లేబర్, రెవెన్యూ శాఖ అధికారులు**

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూధాన్‌పోచంపల్లి మండలం నారాయణగిరిలో గల పీవీసీ ఇటుకల ఫ్యాక్టరీలోకి నాలుగు నెలల క్రితం కొందరు వలస కూలీలను తీసుకుని వచ్చి వారితో గొడ్డు చాకిరి



చేపిస్తుండడంతో వారి పనిఒత్తిడిని తట్టుకోలేక అక్కడి నుండి వెళ్ళిపోతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న సదరు ఫ్యాక్టరీ యజమాని వలస కూలీలను విచక్షణ రహితంగా చితకబాధిత సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ మేరకు పోలీసు అధికారులు తెలిపిన సమాచారం మేరకు నారాయణగిరిలోని పీవీసీ ఇటుకల ఫ్యాక్టరీలో కూలీ పని చేయించుకోవడానికి ఒడిస్సా రాష్ట్రంలోని బలంగీర్ జిల్లాకు చెందిన కొందరు వ్యక్తులను 4 నెలల క్రితం తీసుకువచ్చారు. వారిపై యజమాని పనిభారం పెంచడంతో వారు పనిఒత్తిడిని తట్టుకోలేక గత మంగళవారం పారిపోవసాగారు. విషయం తెలుసుకున్న సదరు యజమాని వలస కార్మికులకు విచక్షణరహితంగా చితకబాధాడు. ఈ దాడిలో ఆరుగురు తీవ్రంగా గాయపడగా వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. గాయపడిన వారిలో జే.పీ.రాం, సురమత్తి, బుగల్‌బాగ్, పుష్పాబాగ్, ఉత్తర్‌కుమార్‌బాగ్, సంజయ్‌బచ్చుర్‌లుగా గుర్తించారు. కాగా ఈ విషయం గాయపడిన వారు వీడియోలు తీసి సోషల్ మీడియాలలో వారి రాష్ట్రంలోని కుటుంబసభ్యులకు పంపించగా వారు ఒడిస్సా లేబర్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు. అక్కడి నుండి సీఐడీ ద్వారా స్థానిక అధికారులకు విషయం వెల్లడింది. దీంతో అధికారులు రంగంలోకి దిగి సదరు ఇటుకల ఫ్యాక్టరీ యజమానిని అదుపులోకి తీసుకుని గాయపడిన వారిని భువనగిరిలోని ఏరియా ఆసుపత్రికు తరలించారు. గాయపడిన వారిలో ఒక మహిళ గర్భవతి అవ్వడం గమనార్హం. సంఘటన స్థలానికి నల్గొండ డీఎస్పీ ఎర్నా, ఇన్స్‌పెక్టర్‌లు రమేష్, హనుమంతరావు, భువనగిరి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మొహిద్దీన్, వారి బృందం, తహసిల్దార్ మమత, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డిలు చేసుకుని ఈ కేసు యొక్క పూర్తి వివరాలను కూపీ లాగుతున్నారు.



## యాదాద్రీషుని సేవలో మహార్ట్రాష రైతు సంఘం నాయకులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం మహారాష్ట్రలోని అమరావతి జిల్లాకు చెందిన రైతు సంఘం నాయకులు దర్శించుకున్నారు. వీరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి స్వాగతం పలికారు. దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో దేవస్థానంలోనికి స్వాగతించిచారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరిలో ఫార్మర్స్ యూనియన్ అమరావతి జిల్లా అధ్యక్షులు విజయ్ యశ్వంత్ విల్దేఖర్, ఫార్మర్స్ యూనియన్ తహసీల్ ప్రెసిడెంట్ నందకుమార్ కెరిడే, మాజీ ఫార్మర్ అమరావతి జిల్లా యువజన అధ్యక్షుడు స్వప్నిల్‌వాఖోడే, జ్ఞానేశ్వర్‌రావు, అజయ్‌దేశ్‌ముఖ్, సునిల్ పడోడే, గంజానంద్ భగత్, సంజయ్ బ్రుస్కడే, విజయ్‌లాజుర్కర్, సాగర్ గావండే, నానా సాహెబ్ బ్రాహ్మణ్‌ఖర్, పురుషోత్తం, దోటే, కాశీనాథ్ పుటాని, తదితరులు ఉన్నారు.



## యాదాద్రిలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,86,38,644లు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో గల హుండీలను గురువారం కొండ కింద గల సత్యనారాయణ వ్రత మండపంలో తెరిచి లెక్కించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.గీత ఆధ్వర్యంలో దేవస్థాన సిబ్బంది లెక్కించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి ఎన్.గీత మాట్లాడుతూ .. హుండీ ఆదాయం మొత్తం రూ.1,86,38,644లు వచ్చాయని, వీటిలో 241 గ్రాముల మిశ్రమ బంగారం, 4.659 కేజీల మిశ్రమ వెండి వచ్చాయని, అదేవిధంగా విదేవీ రూపాయలు అయినా అమెరికా డాలర్లు 595,యూఏఈ థీరామ్స్ 665, ఆస్ట్రేలియా డాలర్స్ 305, కెనడా డాలర్స్ 20, క్వార్టర్ రియాల్స్ 22, నేపాల్ రూపాయలు 145, న్యూజిలాండ్ డాలర్స్ -20, సింగపూర్ డాలర్స్ 30, కువైట్ థీనార్ 1/4, బోట్స్వానా పౌలా 50, ఈజిప్ట ఫౌండ్స్ 5, మలేరియా రింగింట్ 1, ఇంగ్లాండ్ పౌండ్స్ 55 వచ్చినట్లుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.గీత తెలిపారు.

## ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలి - సూర్యపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్



*మేళ్ళచెరువు ఏప్రిల్ 20 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గల పోలీస్‌స్టేషన్‌ను గురువారం సూర్యపేట జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర ్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, న్యాయం చేయాలని కోరారు. స్టేషన్‌లో గల రికార్డులను, కేసుల నమోదు వివరాలను, స్టేషన్ భౌగోళిక పరిస్థితులను, సిబ్బంది కవాతును,యూనిఫామ్ కిట్లను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది సమస ్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. మొబైల్ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు సంబంధిత అధారాలతో స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ శ్రీనివాస్, సిఐ నాగ దు ర్గాప్రసాద్, ఎస్ఐలు సురేష్‌యాదవ్, రవీందర్, సత్యనారాయణతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సరీని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

*సూర్యాపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:*

టేకుమల్ల నర్సరీని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ యస్. వెంకట్‌రావు గురువారం మధ్యాహ్నం సందర్శించారు. నర్సరీలో 60 శాంతం విత్తనోత్పత్తి లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్ పంచాయితీ సెక్రెటరీ నరసింహారావుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీలో ఉన్న మొక్కలకు వాటరింగ్ చేయకపోవడంపై, నర్సరీ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించిన పీల్డ్ అసిస్టెంట్ యాదయ్యపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలసిందిగా డిపిఓకు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కలు పెంపకం, నర్సరీల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.